ప్రజాశక్తి | స్నేహ
ఆదివారం అనుబంధం
ఏప్రిల్ 30, 2017



వినుర వేమ

NAVEEN PRASAD
VISAKHAPATNAM
Cell · 9849070838

బాలీవుడ్ జర్నలిస్ట్‌లు

బాలీవుడ్‌లో అందం, అభినయంతో పాటు పాత్రలకీ వెయిటేజ్ పెరిగింది. ప్రయోగాత్మక చిత్రాలుగా మంచి సక్సెస్ సాధించిన చిత్రాల్లో కొందరు తారలు జర్నలిస్టులుగా అద్భుతనటన కనబరిచారు. 'లక్ష్య' చిత్రంలో వైవిధ్యమైన నటనతో సత్తా చాటుకుంది ప్రీతి జింతా. ప్రయోగాత్మక చిత్రాల్లో సత్యాగ్రహి ఒకటి. పొలిటికల్ డ్రామాగా రూపుదిద్దుకున్న ఈ చిత్రంలో పొలిటికల్ జర్నలిస్ట్ పాత్రలో అదరగొట్టింది కరీనా కపూర్. జెస్సికా లాల్ మరణానంతరం ఆమె జీవిత కథ ఆధారంగా వచ్చిన చిత్రం 'నోవన్ కిల్డ్ జెస్సికా'. ఈ చిత్రంలో క్రైమ్ రిపోర్టర్ మీరా గయితీగా పాత్రకి ప్రాణం పోసింది రాణిముఖర్జీ. నర్గిస్ ఫక్రికి పెద్ద హిట్ తెచ్చిన చిత్రం 'మద్రాస్ కేఫ్' . బ్రిటిష్ జర్నలిస్ట్‌గా ఆ చిత్రంలో తన నటనతో ప్రేక్షకులని కట్టిపడేసింది నర్గిస్. అమ్రితా రావ్ నటించిన 'సింగ్ సాబ్ ది గ్రేట్' బాక్సాఫీస్ వద్ద పల్టీకొట్టినా జర్నలిస్ట్‌గా అమ్రిత కనబరిచిన నటనకి మంచి మార్కులే పడ్డాయి. 'ముంబయ్ మేరీజాన్', 'నాకౌట్' 'పేజ్-3' చిత్రాలు జర్నలిస్టులుగా సోహా అలీ ఖాన్, కంగనా రనౌత్, కొంకణసేన్‌లకి మంచి గుర్తింపుని తెచ్చిపెట్టాయి. ఇటీవలే విడుదలైన నూర్ చిత్రంలో జర్నలిస్ట్‌గా సోనాక్షి నటనకి ఎలాంటి స్పందన లభిస్తుందో వేచి చూడాల్సిందే.



జనని

అడవిని కాపాడాడు

కరకొన అటవీ పరిరక్షణ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆ ప్రాంతం మరింతగా మెరుగవుతుందనుకున్నారు. అయితే అక్కడ పరిస్థితులు తారుమారయ్యాయి. అడవిని కాపాడాల్సిన అటవీశాఖ అధికారులే ఫెన్సింగ్ పేరుతో ఆడవిని నరికివేయడం మొదలు పెట్టారు. ఈ విషయాలన్నీ ప్రజాప్రతి నిధులకి, అధికారులకి పట్టక పోయినా స్థానిక విలిప్ తెగకి చెందిన దేవిదాస్ స్పందించాడు. వీడియో స్క్రీనింగ్ ద్వారా స్థానిక తెగలని చైతన్య పరచటంతోపాటు ఆర్‌టిఐ చట్టం సాయంతో అటవీ అధికారుల చర్యలపై తిరగబడ్డాడు. వీడియో వాలంటరీ కమ్యూనిటీని స్థాపించి నాలుగేళ్ల నిర్విరామ పోరాటం చేసిన ఈ విలిప్ తెగ జర్నలిస్ట్ గురించి మీరూ తెలుసుకోండి.

దక్షిణ గోవాలోని కనకొన కొటిగోవా వన్య ప్రాణుల అభయారణ్యం ఏర్పాటుచేసిన ప్రాంతం. మొత్తం ఏడు గ్రామాలుండే కోటిగోవా జనాభా నాలుగువేలు. ఇక్కడి ఏడు ప్రధాన షెడ్యూల్ తెగల్లో విలిప్ తెగ ఒకటి. పూర్వీకుల ద్వారా వచ్చిన భూముల్లో జీడిపంట వేయడం ద్వారా వచ్చే డబ్బే వీరికి ప్రధాన ఆదాయం. అటవీశాఖ అధికారులే ఈ తెగకి చెందిన భూములని లాక్కొని అభయారణ్యంలో చేర్చడంతోపాటు వాటిని మైనింగ్ కంపెనీలకి అనధికారికంగా అప్పగిస్తున్నారనే వాదనలూ ఇక్కడ వినిపిస్తాయి. ఇవన్నీ కొన్నేళ్ల క్రితం చోటుచేసుకున్న సంఘటనలైతే ప్రస్తుతం ఒక కొత్త వివాదం మొదలైంది. అటవీ పునరుద్ధరణలో భాగంగా వందలాది చెట్లని నరికివేయబడ్డాయి. అప్పుడే దేవీ దాస్ గోయంకా పేరు బైటి ప్రపంచానికి తెలిసింది. స్థానిక విలిప్ తెగకి చెందిన వ్యక్తే ఈ దేవీ దాస్ గోయంకా. ఆర్థిక ఇబ్బందుల కారణంగా 2003లోనే చదువుకి ఫుల్‌స్టాప్ పెట్టాడు. అంతకంటే పెద్దగా తనేం చదువుకోలేదు. అయితే సమాజం నుంచి చాలావిషయాలు వంటపట్టాయి. సమస్యలపై ప్రశ్నించడం మొదలుపెట్టాడు. పర్యావరణ సమస్యలపై దృష్టిపెట్టాడు గోయంకా. స్థానికంగా మైనింగ్ కంపెనీలు నిర్వహించే తవ్వకాలని ఆపాలంటూ పెద్ద తిరుగుబాటే చేశాడు. ఆ తర్వాత అటవీ అధికారులు చేపట్టిన అటవీ నిర్మూలన పనులపై 2011లో మరో ప్రతిఘటన మొదలైంది.

గోవా అటవీశాఖ అధికారులు ప్రభుత్వం నుంచి అటవీ అభివృద్ధిపనుల కోసం నిధులందుకున్న రోజులవి. 54లక్షలు మంజూరవడంతో కొటిగోవా అభయారణ్యం మరింతగా అభివృద్ధి చెందుతుందనుకున్నారందరూ. అయితే అక్కడ పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపించాయి. అభివృద్ధి జరగకపోగా ఫెన్సింగ్ పేరుతో చెట్లని తొలగించడం మొదలు పెట్టారు. దాదాపు పది లక్షలకి పైగా చెట్లని తొలగించారు. వాటిలో కొన్ని ఔషధపరమైన చెట్లున్నాయి. స్థానిక ప్రజల ప్రధాన అవసరాలని తీర్చడంతోపాటు జంతుజాతులకీ ప్రధాన ఆహారంగా వుండే ఆ చెట్లన్నీ నరికివేయడం దేవి దాస్‌ని కలచివేసింది. జీవవైవిధ్యానికి అత్యంత ప్రమాదకరంగా మారుతున్న ఈ చర్యలపై స్థానిక అటవీశాఖ అధికారులని ప్రశ్నించినా ఫలితం లేకపోయింది. ఈ విషయాన్ని అక్కడితో వదిలేయకుండా అటవీ పరిరక్షణని తన భుజాలకెత్తుకున్నాడు గోయంకా. అప్పుడే తనకి వీడియో క్యాంపెయినింగ్ ఆలోచన మొదలయ్యింది. అర్ధరాత్రి సమయాల్లో చెట్లని నరికివేసే ఆ ఘటలన్నిటినీ వీడియోల్లో బంధించి ఒక క్యాంపెయిన్ ద్వారా కనకొనా పాంతంలోని 13 జిల్లాల్లో ప్రదర్శించాడు. ఆ వీడియోలు ఎంతోమందిని కదిలించాయి. చెట్లని నరికివేయడాన్ని ఆపివేయాలంటూ మరికొందరు గళం విప్పారు. గ్రామస్తులతోపాటు పాఠశాలలు విద్యాసంస్థల్లో వీడియో క్యాంపెయిన్‌ల ద్వారా ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచాడు దేవిదాస్. సమాచార హక్కు చట్టం ద్వారా అటవీ శాఖ అధికారులపై పలుమార్లు పిటీషన్లు దాఖలుచేశాడు. ప్రభుత్వం మంజూరుచేసిన నిధులని ఎలా ఖర్చుచేశారనే సమాచారాన్ని సేకరించడంతోపాటు ఆ విషయాలని గ్రామాల్లో ప్రచారం చేసేవాడు. అటవీపరిరక్షణ సమితి పేరున అక్కడ ఒక ఉద్యమం మొదలయ్యింది. దాదాపు ఏడాదిన్నర పాటు ఆ ఉద్యమస్ఫూర్తిని ముందుకి నడిపించాడు దేవి. ప్రధాన మీడియా ఛానెళ్లు, పత్రికలు స్పందనకి ముందే దేవీ అక్కడ జర్నలిస్ట్‌గా మారాడు. నిరంతరం చర్చల ద్వారా ప్రజల్లో ప్రశ్నించే తత్వం అలవడింది. స్థానిక తెగల నుంచి తీవ్ర వ్యతిరేకతని అందుకున్న అటవీశాఖ అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. 2015లో అటవీశాఖ అధికారులు చేపట్టిన పనులను ఆపివేస్తున్నట్లు ప్రకటించారు. అక్కడితో దేవి కృషి ఆగిపోలేదు. తొలగించిన చెట్ల స్థానంలో మళ్లీ చెట్లని నాటే పని మొదలెట్టాడు. దేవి కృషి ద్వారా కొటిగొవ అభయారణ్యం ఇప్పుడు పచ్చదనంతో కొత్త శోభని సంతరించుకుంది.

వివరం................3
పక్షి పహారా
స్టార్........4
అడవి సినిమా
నవ్వుల్ పువ్వుల్......... 5
వింత లోకం.............. 10
రంగులేని కాఫీ
విజేత...............11
ప్రాణం కోసం పరుగు
కవిత్వమ్...............14
ఉషోదయ ఛాయలు రాకముందే
తెలుసా 15
వింత అందం

ఇండెక్స్

వినుర వేమ

అట్టమీది కథ...6

ప్రత్యేకం - 12
సృజనలోతుల్లో పుట్టి..
కథ 16
గోవిందా! గోవిందా!! గోవిందా!!
సందర్భం...........19
సృజన యాత్ర
కొత్త పుస్తకాలు..............20
నెత్తుటి జెండాలు
రుచి............21
పచ్చి మామిడి షర్బత్
బాల నేస్తాలు............22
అతి పిన్న చెస్ చాంపియన్
పద వికాసం........24

అఫ్రోజ్ షా ఆదర్శం

బీచ్‌ని మార్చాడులో లాయర్ అఫ్రోజ్‌షాను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి. ప్రకృతి పరిరక్షణలో ఆయన చొరవ హర్షనీయం. ప్లాస్టిక్ వ్యర్థాలే పర్యావరణానికి తీవ్రంగా అడ్డంకిగా మారింది. ప్రభుత్వాలు స్పందించి ప్లాస్టిక్ వస్తువులను నిషేధించేలా చర్యలు తీసుకుంటే బావుంటుంది. తెలుసా శీర్షికలో మాకు తెలియని విషయాలు చదివి ఆశ్చర్యం వేసింది. కవర్ స్టోరీ 'ఊరించే ఊరగాయ'లో రాజమెండ్రి ఖైదీలు సేంద్రీయ వ్యవసాయం చేస్తుండటం అభినందనీయం.

-ఎస్ జగన్ మోహన్, సోమల

అజరామరం

జగదేక వీరుని కథ చిత్ర విశేషాలు అలరించాయి. విజయ దిగ్గజాలు కె.వి.రెడ్డి, చక్రపాణి కథా చర్చలు ఎంతలోతుగా చర్చించే వారో తెలిసింది. సరికొత్త దృక్కోణంతో ప్రేక్షకులకు కనువిందుచేసే జానపద కథలను తయారుచేయటం ఒక ఎత్తయితే దానికి తగ్గ నటీనటులను ఎంపిక చేసుకోవటం ఒక ఎత్తు ఈ చిత్ర విజయానికి ఈ ఎంపిక మెదటి మొట్టు. జలకాలాటలలో కలకల పాటలలో ఏమి హాయిలే హలా... పింగళి పదాలకు పెండ్యాల స్వరాలు జతకలిసి ఈ పాటను అజరామరం చేశాయి. ఈ పాట చిత్రీకరణ వేడినీళ్లలో చేశారంటే నటీ నటుల ఆరోగ్య విషయంలో కె.వి రెడ్డి గారు ఎంత జాగ్రత్త తీసుకునే వారో అర్థమైంది. ఊరించే ఊరగాయ అట్టమీది కథ విజ్ఞాన దాయకంగా ఉంది. ఆంధ్ర ప్రాంతంలో ఊరగాయలను ఎలా పెట్టుకుంటారో ఈ వ్యాసం లోతుగా చర్చించింది. అలాగే భీమవరం పరిసర ప్రాంతాలలో నాన్‌వెజ్ ఊరగాయ పచ్చళ్లు విదేశాలకు ఎగుమతి చేస్తున్నారంటే ఆ రుచి ఎంత గొప్పదో తెలిసింది. ఇంకా ఈశాన్య రాష్ట్రాలలో ఊరగాయపెట్టే పద్ధతులను గురించి కూడా వివరించడం బావుంది. ప్రపంచ ప్రఖ్యాతిని అర్జించిన ఊరగాయ విశిష్టత ఎంత చెప్పినా తక్కువే.

-మంకు శ్రీను, కొప్పర్రు

ఉలుసు మర్రుకి దారెటు

బాక్సింగ్ రింగ్‌లో విజయవిహారం చేస్తున్న చిన్నారి ఇస్లామ్ వరుస సక్సెస్ రికార్డులు గమనిస్తే దేశానికి ఒలింపిక్ స్వర్ణాలు తెచ్చే కాలం ఎంతో దూరం లేదనిపిస్తుంది. ఒకనాటి బాల నటుడు చక్రి నేడు దర్శకుడిగా ఎదుగుతున్న ట్రాక్ ఆసక్తిగా చదివించింది. పచ్చళ్ళ తయారీలో మసాలాల మేళవింపు నోరూరించాయి. గోదావరి ప్రాంతాల పల్లెల్లో నాన్ వెజ్‌లో రకరకాల వెరైటీలు ఆత్రం పెంచాయి. ఉలుసు మర్రు పల్లెకు పరుగు పెట్టాలనిపించింది. రాజమండ్రి సెంట్రల్ జైలు పొలాల్లో ఖైదీలు కాయకూరల్ని పండించి వాటిని వారే అమ్మడం 60 ఏళ్ల క్రితం శాంతారామ్ నటించి, నిర్మించిన దో-ఆంఖే బారాహాత్ సినిమా మెయిన్ థీమ్ గుర్తుకు తెచ్చింది. ముంబాయి బీచ్ ప్రాంతాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న అఫ్రోజ్ షా ఆలోచన ఎంతో వున్నతమైనది.

-టి. సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

పక్షి పహారా

ఆ మధ్య ఓ వార్త విన్నాం.. రెడ్ ఇండియన్లు తమపై నిఘా పెట్టిన డ్రోన్లపై తమ పెంపుడు గద్దలతో దాడి చేయించి నిరసన తెలుపుతున్నారని. మరో వార్త కూడా వినే వింటారు. విమానాశ్రయాల్లో పక్షులు తిరక్కుండా గద్దలతో తరిమికొడుతున్నారని. మనం అంతకు ముందు పావురాల ప్రేమ లేఖల గురించి తెలుసుకున్నాం. గద్దల వర్తమానాల గురించి చదివి వున్నాం కానీ ఇలా గద్దలతో పహారా కాయించే ఆలోచనని ఇప్పటికీ చూడటమే ఆసక్తికర విషయం. అది ఆట ప్రాంగణాల్లోను అయితే మరింత ఆశ్చర్యంగా ఉంటుంది. రుఫుస్ అనే గద్దను వింబుల్డన్ టెన్నిస్ పచ్చిక మైదానాల్లో పావురాలు తిరక్కుండా ఉపయోగిస్తున్నారు. ఫాల్కన్రీ అని పిలిచే ఈ పక్షి పహారా గురించి ఈ వారం వివరం...

ఫాల్కన్రీ మెసపటోమియా నాటికే క్రీ.పూ. 2000కే ఉందని కొన్ని ఆధారాలున్నాయి. మంగోలియా, అల్టాయ్ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించేది. మధ్యయుగాల నాటికే అరబ్బుల 'మోమిన్' అనే పుస్తకమే ఫాల్కన్రీ మీద వచ్చేసింది. దీన్ని ఫ్రెడెరిక్-2 యూరప్‌కు తీసుకెళ్లి క్రీ.శ.400 ప్రాంతంలో పరిచయం చేశాడు. అలా ప్రపంచమంతటా ఈ పక్షి విద్య పాకి ఆ తర్వాత అది క్రీడగాను మారింది.

రకరకాల పోటీలు జరిగేవి. ఫాల్కన్రీని ఓ స్టేటస్ సింబల్‌గా చూసేవారు. ఆ తర్వాత అది కరువు పరిస్థితుల ప్రభావంతో వేరే పక్షుల్ని వేటాడే వృత్తిగాను మారింది. 1864లో గ్రేట్ బ్రిటన్‌లో ఓల్డ్ హాకింగ్ క్లబ్ ప్రారంభమైంది. 2010లో ఆ కళ యునెస్కో లిస్ట్‌లోకి ఎక్కింది. ఫాల్కన్రీ మీద శిక్షణనిచ్చే సంస్థలు వెలిశాయి. అరబ్బుల సంస్కృతిలో భాగమైన ఈ ఫాల్కన్రీకి ఎంత ముఖ్యమైందో దుబాయ్, అబుదాబీలోని గద్దల కోసమే కట్టిన ఆస్పత్రిని చూస్తే అర్థమవుతుంది. ఇప్పటికీ కజకిస్తాన్, కిర్గిస్తాన్‌లలో పెద్ద గద్దలను నక్కలు, తోడేళ్లను వేటాడేందుకు ఉపయోగిస్తున్నారు. జపాన్‌లో తకాగిరిగా పిలిచే ఈ విద్యను సాంకేతిక రంగ మెళకువలకు వాడుతున్నారు. మనదేశంలో ఈ విద్య తెలిసిన వారిలో జైపూర్‌కు చెందిన శంతనూ కుమార్, షాహిద్ ఖాన్‌లు బహుశా చివరివాళ్లేమో. యునెస్కో వీరిద్దరీ వివరాల్ని మాత్రమే ఇచ్చింది మరి.

వన్యజీవుల భద్రత చట్టాలు కొన్ని దేశాల్లో ఫాల్కన్రీకి సంబంధించి గైడ్‌లైన్స్‌ను ఇచ్చాయి. అంతరించిపోతున్న పక్షుల్లో గద్దలు ఉండటం కూడా ఈ కళ అంతగా మనకు తెలీకపోవడానికో కారణం.

అతిపెద్ద క్లబ్

ప్రపంచంలోనే అతిపెద్దది బ్రిటిష్ ఫాల్కనర్ల క్లబ్. ఓల్డ్ హాకింగ్ క్లబ్‌కు చెందిన కొందరు దీన్ని 1927లో స్థాపించారు. ప్రస్తుతం 1200 మంది ఫాల్కనర్లు సభ్యులుగా ఉన్నారు. అంతర్జాతీయ ఫాల్కనర్ల సంఘం 1968లో స్థాపిస్తే ప్రస్తుతం 50 దేశాలకు చెందిన 30 వేల మంది దానిలో సభ్యులు. మొత్తం 75 ఫాల్కన్రీ క్లబ్బులు దీని కింద పనిచేస్తున్నాయి.

రుఫుస్ ఓ సెలెబ్రిటీ

ఇప్పుడున్న ఫాల్కన్రీ ప్రపంచంలో రుఫుస్ అనే గద్ద ఓ సెలెబ్రిటీ. ఎందుకంటే అది ప్రతిష్టాత్మకమైన వింబుల్డన్ టెన్నిస్ పోటీలు సజావుగా సాగేందుకు పనిచేస్తోంది. పచ్చికతో ఉండే వింబుల్డన్ మైదానాల్లో పావురాలు ఇతర పక్షుల సంచారం చాలా ఎక్కువ. అంతకు ముందు చాలా సందర్భాల్లో పక్షులు అంతరాయాలు కలిగించిన సందర్భాలున్నాయి. అప్పుడు రుఫుస్ బరిలోకి దిగి పక్షుల్ని తరిమికొట్టడం మొదలెట్టింది. గత పదేళ్లుగా అది ఆల్ ఇంగ్లండ్ లాన్ టెన్నిస్ క్లబ్‌కు పహారా కాస్తోంది. గతేడాది దీనికో శిష్యుడు దొరికాడు. ఆ గద్ద పేరు పొల్లుక్స్. పహారా ఎలా కాయాలో దానికి నేర్పిస్తోంది రుఫుస్.

దీనికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ టెన్నిస్ స్టార్లకు తక్కువేం కాదు. ఏకంగా ట్విట్టర్, ఫేస్‌బుక్ అధికారిక అకౌంట్లే నడుస్తున్నాయి. ఎస్‌డబ్ల్యు19 క్లబ్‌కు చెందిన రుఫుస్ పెద్దదైపోవడంతో పొల్లుక్స్‌ను రంగంలోకి దించారు. రుఫుస్ వింబుల్డన్‌కే కాదు నార్తాంప్టన్ రగ్బీ మైదానాన్ని, ఫుల్‌హామ్ ఫుట్‌బాల్ క్లబ్‌ను, వెస్ట్‌మినిస్టర్ అబ్బేను కాచుకుంటోంది. గంటకు 30 మైళ్ల వేగంతో దూసుకుపోయే రుఫుస్ 42 ఎకరాల ఆల్ ఇంగ్లండ క్లబ్ మైదానాల్లో మిగతా పక్షులు తప్పించుకోవడానికి చాన్సే ఇవ్వదు. రుఫుస్‌కు పదిహేనేళ్ల అనుభవం ఉంది. వింబుల్డన్‌కు అంతకు ముందు హామీష్ అనే గద్ద కూడా పహారా కాసింది కానీ రుఫుస్ వచ్చాక ఫాల్కన్రీ క్రేజ్ పెరిగిపోయింది.

2012 లండన్ ఒలింపిక్స్‌కు కూడా రుఫుస్ పనిచేసింది. అదే ఏడాది దాన్నెవరో యజమాని కారు నుంచి దొంగిలించారు. ఇదో పెద్ద విషయమైపోయింది. కుప్పలు తెప్పలుగా రుఫుస్ వార్తలు.. అభిమానుల ప్రార్థనలు ఇలా ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిపోయింది. వరల్డ్స్ మోస్ట్ నోటబుల్ బర్డ్‌గాను వాసికెక్కింది. ఇంత హడావిడి జరిగేసరికి మూడు రోజుల్లోనే దాన్ని విడిచిపెట్టేశారు ఆగంతకులు. ఆ తర్వాత సెలెబ్రిటీగా మారిన రుఫుస్‌తో కుదిరితే ఫొటోలు దిగేందుకు వింబుల్డన్ ఫ్యాన్స్ ఎగబడుతుంటారు. అదెలా తన పనిచేస్తుందో అభిమానులు తెలుసుకునేందుకు ఓ డ్రోన్‌ను దాని మార్గంలో పంపించి 360 డిగ్రీల కోణంలో రుఫుస్ చూపును చూసే విధంగా ఫుటేజ్ చిత్రీకరించి ఓ యాప్‌ను కూడా రూపొందించారు.

– జేఎస్

అడవి సినిమా

అడవి బిడ్డ సినిమా తీస్తే అది వన్యత చుట్టే తిరుగుతుంది. మానవత్వం చుట్టుతానే కథ నడుస్తుంది. అభివృద్ధి ఎలా అడవిని మింగేస్తోందో ఒడియా దర్శకురాలు లిపికా సింగ్ దరాయ్ 'వాటర్‌ఫాల్' డాక్యుమెంటరీ చిత్రం ద్వారా కళ్లకు కట్టింది. గిరిజనుల కష్టనష్టాల జలపాతంలోకి మనల్ని దూకిస్తుంది. అందుకే ఈమధ్య ఆమెకు జాతీయ పురస్కారం దక్కింది. అంతకుముందు ఆమె చిత్రాలకు మూడు సార్లు అవార్డులు వచ్చాయి. ఆమె సినిమాను 700 పాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. మనదేశమే కాక ప్రపంచవ్యాప్తంగా ఆమె చిత్రాన్ని మేలుకొలుపుగా చూస్తున్నారు.

- ఒడిశాలోని వెనుకబడిన మయూర్‌భంజ్ జిల్లాలోని బరిపాదా గ్రామం లిపికాది. హో అనే గిరిజన తెగకు చెందినది.
- ఒడియా మాధ్యమంలోనే పాఠశాల విద్యను పూర్తి చేసిన లిపికా ఆ తర్వాత పూణెలోని ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు చేసింది.
- సంగీతాన్ని నేర్చుకుంది లిపికా. ఆమె ప్రొఫెషనల్ ఆడియోగ్రాఫర్ కూడా.
- 2009 నుంచి చిత్ర రంగంలోకి అడుగుపెట్టింది లిపికా.
- తను దర్శకత్వం వహించిన తొలిచిత్రం 'ఎకా గచ్ఛా, ఎకా మనిసా, ఎకా సముద్ర'కే అవార్డునందుకుంది.
- ఆమె చిత్రపరిశ్రమకు వచ్చి కేవలం ఏడేళ్లే అయ్యింది. అయినా ఆమె చిత్రాలు నాలుగు జాతీయ చిత్ర అవార్డులు దక్కించుకోవడం మామూలు విషయం కాదు.
- వీటిల్లో మూడుసార్లు దర్శకత్వం వహించిన సినిమాలకు దక్కినవే. పూణె ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థులు చేసిన స్ట్రైక్‌ను కేంద్రం అణచివేసేందుకు ప్రయత్నించిన సందర్భంలో ఆమె తన అవార్డులను వెనక్కు ఇచ్చేస్తానని ప్రకటించింది.
- హిందీ, మరాఠీల్లో వచ్చిన నాన్-ఫీచర్ ఫిల్మ్ 'గరుడ' ఆడియోగ్రఫీకి ఆమె జాతీయ చిత్ర అవార్డును అందుకున్నారు.
- 'వాటర్‌ఫాల్'ను ఆంగ్లం, హిందీ భాషల్లో పాఠశాల చిత్రంగా తీసుకున్నారు.
- ఖాండధర్ జలపాతం, సుందరగఢ్ జిల్లాలోని అడవుల్లో ఏడు రోజుల్లో 'వాటర్‌ఫాల్'ను తీశారు.
- కరుణ్ అనే ఒక పట్టణం పిల్లాడికి అడవితో అనుబంధం, పర్యావరణ పరిరక్షణ విలువ తెలుసుకోవడం, ఓ కంపెనీ అడవుల్ని కొల్లగొట్టే పథకాన్ని గిరిజనులు ఎలా అడ్డుకున్నారనే విషయాలు కథలో ఉంటాయి.
- 'కంకీ ఓ సాపో' (2013), 'ఎకా గచ్ఛా ఎకా మనిస ఎకా సముద్ర' (2012) వంటి చిత్రాల్ని తీశారామె.
- గ్రామీణ ప్రాంతాల్లోని నైతిక విలువలు, సంఘం తీరు, వన సంరక్షణ వంటివే ఆ కథల్లో హైలెట్ అవుతాయి.
- భువనేశ్వర్‌లో భర్తతో కలసి 'కుయ్ ఫిల్మ్స్' చిత్ర సంస్థను నడుపుతోంది.
- మంత్రగత్తెల మీద 'సమ్ స్టోరీస్ అరౌండ్ విచెస్' డాక్యుమెంటరీని తీసింది లిపికా. కేస్ స్టడీల ద్వారా వారి వికృత ఆచారాలను వెలికితీసింది.



- ఈ డాక్యుమెంటరీ 53 నిమిషాలు ఉంటుంది. చికెన్ మీల్, ఎలక్ట్రిక్ పోల్ వంటి ఎపిసోడ్‌లుంటాయి.
- మయూర్‌భంజ్, కియోంజర్ జిల్లాలో విస్తృతంగా తిరిగి మంత్రగత్తెల జీవితాల్ని అధ్యయనం చేసింది. ఆయా ప్రాంతాల్లో మూఢవిశ్వాసాలు ఎంత ప్రభావం చూపుతున్నాయో తెలుసుకుంది.
- మౌమిత అనే విద్యార్థినిని హాస్టల్ నుంచి వెళ్లగొట్టేందుకు ఓ టీచర్ పన్నిన పథకం లిపికను నిర్ఘాంతపరిచింది. ఆ బాలిక రాత్రుళ్లు పిల్లిగా మారి తోటి విద్యార్థుల రక్తం తాగుతోందనే ప్రచారం జరిగింది. కోర్టు జోక్యంతో తిరిగి హాస్టల్ చేరిన ఆ బాలిక కథ ఓ కేస్ స్టడీ. మూఢ విశ్వాసాలు ఎంత బలంగా ఉన్నాయనే దానికిదో ఉదాహరణని డాక్యుమెంటరీలో చూపింది.
- ఆ చిత్రం తీస్తున్న సమయంలో ఆమె ఓ ముసలామెను కలిసింది. చాలా ఏళ్ల క్రితం మంత్రగత్తె అని కావాలని ముద్ర వేసి ఓ విద్యుత్ స్తంభానికి ఆమె పిల్లలతో సహా కట్టేసి కొట్టిన గ్రామస్తుల ఉన్మాదం విషయం తెలుసుకుని డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది లిపికా.
- మానవత్వం నేపథ్యంలోని కథలను మాత్రమే తీయాలని ఆమె సంకల్పించారు. ✦

నవ్వుల్ - పువ్వుల్

పొరపాటు

జడ్జి: మీ ఆవిడని నీళ్లలోకి ఎందుకు తోసావ్?
సుబ్బారావు: ఆమెకి ఈత వచ్చో రాదో టెస్ట్ చేశా



మతిమరుపు

వెంగళప్ప: ఈ మధ్య ఏదీ జ్ఞాపకం వుండడంలేదు. జ్ఞాపక శక్తిని పెంచే పుస్తకం వుంటే ఇవ్వండి.
షాపు ఓనర్: సార్: మీరిది కొనడం ఈ నెలలో పదోసారి!!
వెంగళప్ప: అవునా అయితే వద్దులే....

హోమ్ వర్క్

అమ్మ: చింటూ స్కూల్ నుంచి వచ్చినప్పటి నుంచి ఆడుతూనే వున్నావ్ ఇంకా ఎంతసేపు ఆ ఆటలు వచ్చి హోమ్‌వర్క్ చేస్కో...
చింటూ: ఇవి కూడా హోమ్‌వర్కే అమ్మా...మా పి.టి సార్ ఇచ్చారు.

ఏం చేస్తావ్

బంటి గాడిని పక్కింటావిడ ఇలా అడిగింది
బాబు నువ్వు ఆర్లిగ్స్ తింటావా తాగుతావా?
బంటి:పారబోస్తా....

కిసుక్కు

డాక్టర్: ఇంత లావయ్యారు.... రోజుకెన్ని రొట్టెలు తింటున్నారు??
అప్పారావు: రోజుకి 24
డాక్టర్:అదేంటి!! రోజుకి ఒక్కటే కదా తినమన్నాను
అప్పారావు: మీకంటే ముందు నేను 23 మంది డాక్టర్లని కలిశాను సార్...!

కప్పు కోసం

వెంగళప్ప: ఏంటి అంతమంది పరిగెడుతున్నారు?
సుబ్బారావు: అది పరుగు పందెం...గెలిచిన వారికి ఒక కప్పు ఇస్తారు....
వెంగళప్ప: ఒక్క కప్పు కోసం ఇంతమంది పరిగెడుతున్నారా... ఇది మరీ వింతగా వుందే.



నాకు నచ్చిన చిత్రం



ఇల్లస్ట్రేటర్ : జీన్ జులియన్
సేకర్త : కె.లక్ష్మణ్, విజయనగరం

కిసుక్కు సిత్రం



సైకిల్ చక్రం...!

వినుర వేమ



ఇన్ని తరాల పాటు తెలుగుజాతికి ఉత్తేజకారకంగా నిలిచిన వేమన పద్యాలు పాడేసుకుంటున్నాం.. వాడేసుకుంటున్నాం. కాని వాటి కర్త వేమన్న గురించి మనకు తెలిసిందెంత? తెలుసుకున్నదెంత? తెలుసుకోవాలనే ప్రయత్నమెంత? తెలిసిన దాన్ని తెలివిడితో ఉపయోగించినదెంత? అద్దైనా ఎంత కాలం తర్వాత? మరి మన నరాల్లో స్వరాల్లో భాగమై పోయిన ప్రజాకవిని తెలుసుకుందాం. వేమనను విందాం. వేమన జీవితం-సాహిత్యం గురించే ఈ వారం అట్టమీది కథ.

తెలుగు సాహిత్య చరిత్రలో మధ్య యుగానికి చెందిన కవి వేమన. క్రీ.శ. 17వ శతాబ్దంలో జీవించి, తెలుగు నేలపైన సంచరించి ప్రజల జీవితాన్ని దగ్గరగా పరిశీలించి ప్రజలభాషలో పద్యాలుచెప్పిన కవి వేమన. ప్రజాకవి, లోకకవి, విశ్వకవి, యోగి, మనవేమన-వంటిమాటలతో తెలుగు ప్రజలు వేమనను సొంతం చేసుకున్నారు. వేమన ఆధునిక తెలుగు సమాజానికి తెలియకముందే 1730లో ఫాదర్ లీగార్ అనే క్రైస్తవ మతగురువు అనంతపురం నుంచి వేమన పద్యాలను ప్యారిస్‌లోని కింగ్స్ గ్రంథాలయానికి పంపించాడంటే, అప్పటికే ఆయన పద్యాల ప్రాశస్త్యం ఎంతటిదో మనకు తెలుస్తుంది. 1816లో జె.అబెదుబాయ్ రచించిన 'హిందువుల ఆచారాలు పండుగలు' అనే పుస్తకంలో వేమనను గురించిన ప్రస్తావనను 1824లో సి.పి.బ్రౌన్ వేమన పద్యాలను సేకరించి 1829లోను 1839లోను రెండు దఫాలుగా ఆంగ్లపాఠంతో సహా ప్రచురించడంతో ఆధునిక తెలుగు సమాజానికి వేమన తెలిసివచ్చాడు. 1924లో బ్రౌన్ రాసిన ముందుమాటలో These poems have attained very great popularity and partly are found translated into Tamil, Malayalam and Canarese" అని రాశారంటే వేమన అప్పటికే దక్షిణ భారతదేశమంతా ప్రాచుర్యం పొంది ఉన్నాడు అని అర్థమౌతుంది. వేమన పద్యాల్లో కన్పిస్తున్న స్థలనామాల్ని పరిశీలించి, 32 గ్రామ నామాల్ని కనుగొన్నారు. వీటిలో మళ్లీ తెలుగు భావాల్ని చెప్పడానికి, పద్యాల్లో ఛందస్సుకి అనుకూలంగా ఉపయోగించుకొంటూనే.. ఉత్తరాన గోదావరి నుండి దక్షిణాన సేతువు (తమిళనాడు) వరకూ, తూర్పున దివిసీమ లోని 'మోపిదీవి' నుండి, పశ్చిమాన కొంకణం వరకూ వేమన పర్యటించిన ప్రాంతంగా ఆరుద్ర చెప్పారు. ఉదయ పర్వతం, కంబం, కటారు పల్లె, కదిరి, కంచి, కొండవీడు, గండికోట, తిరుపతి, తిరుమల, నంది దుర్గం, మూగచింతల, మోపిదేవి, శ్రీశైలం (పర్వతం) గోదావరి మొదలైనవి. ఇవి ఎక్కువగా రాయలసీమ ప్రాంతానికి చెందినవని స్పష్టమవుతున్నాయి.

కల్పితాలే ఎక్కువ

వేమన గురించిన చలామణిలో వున్న చాలా కథలు కల్పితాలు. లేదా భక్తిపూరితమైన నమ్మకాలు. ముఖ్యంగా వేమన కొండవీటి రాజు సోదరుడుగా పుట్టాడని, విశ్వద అనే వేశ్య, అభిరాముడనే కంసాలి మిత్రుడు ఉండేవారని వారిద్దరి పేరునే మకుటంగా చేసుకున్నాడన్నది కట్టుకథేనని పరిశోధకులు తేల్చారు. కాని వేమన గురించిన సినిమాలు నాటకాలు, ఆఖరుకు నార్ల వంటివారు రాసిన సాధికార చరిత్రలు కూడా ఆ కథల చుట్టూనే తిరిగాయి. వేమన రాజవంశీకుడై వుండడనేది ఒక సూత్రీకరణ. స్వతహాగా సేద్యం తెలిసిన మధ్యతరగతి రెడ్డి అని మరో వాదన. రాయలసీమలో కాపులను రెడ్లు అంటారు గనక ఎలాగైనా అనుకోవచ్చు. ఇవి కూడా కవికీ కవితకూ అభేదం చూస్తున్న ఫలితాలే. వేమన గురించే గాక చాలా మంది ప్రాచీన కవుల జీవితాల గురించి పెద్దగా తెలియదు. వాటిపై ఇంతటి వూహాగానాలు చేసిన వారెవరూ లేరు. కాని వేమన జనప్రియుడు కావడం వల్లనే గాక ఆయన పద్యాస్త్రాల ప్రభావం తగ్గించేందుకు కూడా ఇలాటి కథలు ప్రచారంలో పెట్టారు. శ్రీనాథుడు, పోతన గురించి గాని తెనాలి రామలింగని గురించి గాని ఇలాటి కథలెన్ని లేవు? ఆ కారణంగా వారి రచనల విలువ తగ్గించలేదే? కాని వేమన విషయానికి వచ్చే సరికి చలామణిలోని పలు రకాల పద్యాలు ప్రస్తావించి ఆయనకు సంబంధించిన ఆధారాలు లేవు గనక స్పష్టంగా చెప్పలేమని తికమక పెడుతుంటారు.



ఇదో కథ

వేమన ఒక మోతుబరి రైతుబిడ్డ. ఊరికి పెదకాపులైనందున వారికి అన్ని భోగాలు ఉన్నాయి. చిన్నతనంలో తన సావాసగాండ్రకు నాయకునిగా మెలిగారు. మూగచింతల పెదకాపునకు ఆ దేశపు రాజధాని కొండవీడులో కూడా ఒక ఇల్లు ఉంది. పదేండ్ల ప్రాయంలో వేమన చదువుకోసం నగరానికి వెళ్ళాడు. దిట్టలైన గురువులవద్ద చదువుకున్నాడు. సంస్కృతము, గణితము నేర్చుకున్నాడు. కలిమి కలిగినవాడు, సాహసి, కళాభిమాని, యువకుడు అయిన వేమన పట్టణంలో వేశ్యలింటికి పోవడానికి అలవాటు పడ్డాడు. కాని అతని సొమ్ములన్నీ కరిగిపోగా అభాసుపాలయ్యుంటాడు. చివరకు ఎలాగో తంటాలుపడి, సమస్యను పరిష్కరించి అతనికి వివాహం చేశారు పెద్దలు. సంసారం బాధ్యతగా సాగించాడు కాని కాలంతోపాటు సమస్యలు పెరిగాయి. తరిగి పోయిన ఆస్తితో పెదకాపు కొడుకు ఊరిలో మనగలగడం కష్టం అయ్యింది. ఊరు విడచి జమీందారునో, చిన్నపాటిరాజునో ఆశ్రయించి కొలువులో ఉద్యోగం చేసి ఉండవచ్చు. బహుశా పద్దులు, భూమి పన్నులు, తగవుల పరిష్కారం వంటిపనులు అతనికి అప్పగింపబడి ఉండవచ్చును. చివరకు పాయూరు



గుహలోనో లేక కడప జిల్లా చిట్వేలు మండలం చింతపల్లి వద్దనో మహాసమాధి చెందాడని చెప్తారు.

వేమన జీవించిన కాలం

వేమన జీవించిన కాలం గుర్తించటానికి లభ్యమవుతున్న కొన్ని పద్యాల్ని పరిశీలించవచ్చు పారిస్ ప్రతిలోని...

"బాల్యవార్ధకములు పరగంగబొందిది
సప్తదశకమనెదు సరణిసుమ్ము
(వివరమెంచి) జూచి వేదాంత మెరుగడే
విశ్వదాభిరామ వినురవేమ"

అనే పద్యంలో సప్తదశకం ను బట్టి వేమన 70 సంవత్సరాలు జీవించి ఉండవచ్చుననీ, 1650 నుండి 1700 వరకూ దేశంలో వేమన సంచారం చేసి ఉంటారని సమగ్ర ఆంధ్ర సాహిత్యం, పునర్ముద్రణ,ఎనిమిదవ సంపుటిలో ఆరుద్ర ఊహించారు.

వేమన వికాసమిలా...

వేమన కవిత్వంలోని సంక్షిప్తతను సంఘర్షణను సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే విజయనగర సామ్రాజ్య పతనం ప్రభావాన్నే గాక ఆ రాజ్య విధానాల వల్ల ఏర్పడిన వాతావరణ ప్రభావాన్ని కూడా గమనంలో వుంచుకోవాలి. కల్లోల కాలమెప్పుడూ కవిత్వానికి కవివాక్కుకూ పదును పెడుతుంది. సంక్షోభంలో సంవేదనలు సాంద్రమవుతాయి. సంక్షిప్తతలు సాహిత్యసృజనగా మారతాయి. వేమన కవిత్వంలో మనం స్థిర సమాజాన్నే గాక మారుతున్న విలువలను కొత్తపాతల ఘర్షణను కూడా చూస్తాం. 17వ శతాబ్దమంతా యుద్ధాలమయమే. కేంద్రంలో రాజులు ఎవరనే దానితో నిమిత్తం లేకుండా స్థానిక ప్రభువులు పాలెగాళ్ళుగా పేరొందిన పాళియగార్లు దిగువన పెత్తనం చేస్తూ ప్రజలను పీడిస్తూ వచ్చారు. నిజానికి ఈ పాలియగార్లు చిల్లర రాజులు పొరుగు వూళ్లను దోచుకున్న ఉదంతాలు కూడా కోకొల్లలు. సామాజికంగా ఈ కల్లోలిత పరిస్థితులు ప్రజలలో అభద్రతను పెంచి మూఢనమ్మకాలకు పాలుపోశాయి. వర్ణవ్యవస్థ వికృతరూపం దాల్చింది. వేమన నిక్కచ్చిగా ధర్మాన్ని వచించడం ఇతర ఉద్యోగులకు, ఒకోమారు ప్రభువుకూ కూడా ఇబ్బంది కలిగించి ఉండవచ్చును. కొలువులో చాలీచాలని జీతం, గంపెడు సంసారం, మరోప్రక్క ఏవగింపు కలిగించే లోకం తీరు-ఇవన్నీ కలిసి ఆ మేధావి, పండితుడు, స్వచ్ఛందుడు అయిన వేమనను తిరుగుబాటుదారుగా చేసి ఉండవచ్చును. అదే కాలంలో దేశంలో నెలకొన్న కరువులు, పాలకుల అక్రమాలు, ఈతిబాధలు అతని ఆలోచనలకు పదును పెట్టాయి. ఎందరో యోగులను, గురువులను దర్శించాడు. గురువుల మర్మాన్ని తెలుసుకొన్నాడు. ప్రాపంచిక జీవితంలో ఎంత మోసం, కపటం, నాటకం, దంభం గ్రహించిన వేమన సన్యాసుల బ్రతుకులలో కూడా అవే లక్షణాలున్నాయని తెలుసుకొన్నాడు. వారి మోసమును ఎలుగెత్తి ఖండించాడు. గురువుల కపటత్వాన్ని నిరసించాడు. కులాన్నీ, అధికారాన్నీ, అహంకారాన్నీ, సంపన్నుల దౌష్ట్యాన్నీ నిరసిస్తూ ఊరూరా తిరిగి తత్వాలు చెప్పసాగాడు. కొందరు వెర్రివాడని తరిమికొట్టాడు.తనను తానే 'వెర్రి వేమన్న' అని అభివర్ణించుకొన్నాడు. ఆత్మ సంస్కారాన్ని, కుల సంస్కారాన్ని, ఆర్థిక సంస్కారాన్ని ప్రబోధించాడు. జీవితంలో, తత్వంలో, దాని ఆచరణలో అంతగా సాధన చేసి బోధించినవాడు అరుదు.

పద్యాల్లో బతుకు

ఆర్థికం, స్త్రీ, కుల-మతాలు, వ్యక్తి-సమాజం వంటి అనేక విషయాల్లో వేమన తీరు ఆయన పద్యాల ద్వారా తెలుసుకోవచ్చు. ఒక్క స్త్రీ విషయంలో తప్ప మిగతా చాలా విషయాల్లో ఆయన అభ్యుదయ భావాలు నేటి కాలానివా అనిపిస్తాయి. వేమన చెప్పాడని స్త్రీలపై వచ్చిన కొన్ని పద్యాలు ఆయనవో కాదో చెప్పలేం. ఎందుకంటే ప్రజా సాహిత్యంపై, మానవ వికాసంపై ఆధిపత్య వర్గాలు దాడులు చేస్తూనే ఉంటాయి. తమకు అనుగుణంగా మార్చుకునే ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయి. కొన్ని విషయాల్లో నిజంగానే ఆయనలో లోపాలున్నాయో లేదో అని కచ్చితంగా చెప్పలేనపుడు మిగతా విషయాల్లోని అభ్యుదయ దృష్టితో వేమనను సానుకూలంగా అర్థం చేసుకోవచ్చు. సరిపడని విషయాల్ని వదిలిపెట్టేయవచ్చు. ప్రజల్లో వేమనపై ఉన్న మంచి అభిప్రాయానికి లేనిపోని అనుమానాలు, అన్వయాలు, రంధ్రాన్వేషణలతో తూట్లు పొడవడం కన్నా ఆయన ముందుకు తీసుకెళ్ళిన వికాసాన్ని మరింత ప్రజలకు చేరువ చేయడమే సరైన పద్ధతి. ఆ అభ్యుదయ వికాసాన్ని ఈ కొన్ని పద్యాల్లో...

కులాలు.. జాతులు

"కులము హెచ్చుతగ్గు గొడవలు పనిలేదు
సామ జాతమయెయ సకల కులము
హెచ్చు తగ్గుమాట లెట్లెరుంగగవచ్చు
విశ్వదాభిరామ వినురవేమ"

మతాలు... అభిమతాలు

"మతము వేషధార్లు మరి మహిమీద బదివేలు
మూఢజనుల గలప మూగుచుండ్ర
కొంగలు గుమిగూడి కొఱకవా బోదెలు
విశ్వదాభిరామ వినురవేమ"

ఆచారాలు.. వ్యక్తిత్వాలు...

"ఆత్మశుద్ధిలేని యాచారమదియేల" అన్నా
"భాండశుద్ధిలేని పాకమేల యన్నా,
చిత్తశుద్ధిలేని శివపూజలేలరాయన్నా
విశ్వదాభిరామ వినురవేమ"



చదువులు.. సంధ్యలు...

"స్వానుభూతి లేక శాస్త్ర వాసనలచే
సంశయంబు విడదు సాధకునకు
చిత్రదీపమునకు చీకటి పోనట్లు
విశ్వదాభిరామ వినురవేమ"

ధనం.. సమాజం...

"తల్లి బిడ్డలకును దగవు పుట్టించెడు
ధనము సుఖము కూర్చాదని వచింత్రు
కాని గడనలేక గడచుట యెట్లురా?
విశ్వదాభిరామ వినురవేమ"



"కులము గలుగు వారు గోత్రంబుకలుగువారు
విద్యచేత విర్రవీగువారు
పసిడి కల్గువాని బానిస కొడుకులు
విశ్వదాభిరామ వినురవేమ"

మాధ్యమాలు.. ప్రచారాలు...

"పుత్తడి గలవాని పృష్ఠంబు పుండైతె
వసుధలోన చాలవార్తకెక్కు

పేదవాని యింట పెండ్లైన నెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ"

తోటకూరకైన దొగ్గలికైనను
తవిటికూరకైన తవిటికైన
కావ్యములను చెప్పు గండ్యాలు ఘనమైరి
విశ్వదాభిరామ వినురవేమ!

అధికారాలు.. తంత్రాలు...
"అల్పబుద్ధి వానికధికారమిచ్చిన
దొడ్డవారినెల్ల తొలగగొట్టు
చెప్పు తినెడి కుక్క చెరుకుతీపెరుగునా?
విశ్వదాభిరామ వినురవేమ"

పట్టనేర్చుపాము పడిగ యొరగజేయు
చెరుప జూచురాజు చెలిమి జేయు
చంపదలచు రాజు చనువిచ్చు చుందురా
విశ్వదాభిరామ వినురవేమ!

ఎరుకలేని దొరల నెన్నాళ్ళు గొలిచిన
బ్రతుకులేదు వట్టి భ్రాంతిగాని,
గొడ్డుటావు పాలు గోకితే చేపునా?
విశ్వదాభిరామ వినురవేమ?

ప్రభువు కోతియైన ప్రగడల్ పందులు
సైనికుండు నిక్కి సేనలు పసులు
ఏన్గుల శ్వచయము లెలుకలు పిల్లులు
విశ్వదాభిరామ వినురవేమ!

మూఢవిశ్వాసాలు.. వెర్రి నమ్మకాలు
"విప్రులెల్ల గూడి వెర్రి కూతలు గూసి
సతి పతులను గూర్చి సమ్మతమున
మను ముహూర్తముంచ ముండెట్లు మోసెరా
విశ్వదాభిరామ వినురవేమ"



"బల్లి పలుకులు విని ప్రజ తమ పనులెల్ల
సఫల మగుననుచు సంతసించి
కాని పనులకు తమ ఖర్మ మటందురు
విశ్వదాభిరామ వినురవేమ"

భక్తి.. కపటం
"నీళ్ల మునగనేల నిధులు మెట్టగనేల
మొనసివేల్పునకు మ్రొక్కనేల?
కపట కల్మషములు కడుపులో నుండగా
విశ్వదాభిరామ వినురవేమ!"

శ్రమ.. తత్త్వం
భూమిలోన బుట్టు భూసార మెల్లను
తనువులోన బుట్టు తత్త్వమెల్ల
శ్రమములోన బుట్టు సర్వంబు తానౌను
విశ్వదాభిరామ వినురవేమ!

ప్రగతి భావ దీపం

హేతుశీలత, మానవీయత, సామాజిక న్యాయం, ధిక్కార తత్వం, శ్రమ గౌరవం, ప్రతిఘటనల ప్రతిబింబమైన వేమన ఈనాటి అవసరాలకూ ఆలంబనే. అంతెందుకు? వేమన పద్యాలలో వున్నన్ని ప్రశ్నలు మరే కవిలోనూ మనకు కనిపించవు. భక్తితెచ్చిన బాధలో కనిపించని దేవుణ్ణి ప్రశ్నించిన వారున్నారు గాని కనిపించే సమాజ దుర్లక్షణాలపై కత్తిదూసిన వారు, రాజులనూ యాజులనూ ప్రశ్నించిన వారు వేమనలా

మన కవి

ప్రాచీన తెలుగు కవులలో వేమన నిస్సందేహంగా విశిష్టమైన కవి. అతికొద్ది మంది ప్రాచీన కవులను రాజాస్థాన కవులని, ఆస్థానేతర కవులని విభజించుకుంటే ఆస్థానేతర కవులలో వేమన ప్రముఖుడు. మార్గ, దేశి కవులుగా విభజించుకుంటే వేమన అచ్చమైన దేశికవి. అనువాద, మౌలిక కవులుగా విభాగించుకుంటే, వేమన కల్తీలేని మౌలిక కవి. పౌరాణిక, సాంఘిక కవులని విభజించు కుంటే వేమన స్పష్టమైన సాంఘిక కవి. ప్రౌఢ, సరళ కవులని విడదీసుకుంటే వేమన అత్యంత సరళమైన కవి. యథాతథ, తిరోగమన, పురోగమన కవులుగా విడదీసుకుంటే వేమన నిస్సందేహంగా పురోగమన కవి. "కవి ప్రవక్తా కాలంకన్నా ముందుంటారు". అన్న గురజాడ మాటకు ప్రాచీన తెలుగు కవులలోంచి ఒక్క కవిని ఉదాహరించాలంటే వేమనే కనిపిస్తాడు. వేమన పద్యాలను ఇంత కాలం చీకట్లో అట్టిపెట్టిన వారు ఎన్ని అకృత్యాలకు పాల్పడి వుంటారో వూహించడం కష్టం కాదు. వూహించడం అవసరం కూడా. చార్వాకులు, లోకాయతుల రచనలను వారి విమర్శకుల నుంచి తెలుసుకున్నట్టే వేమన ప్రతులను కూడా వ్యతిరేకుల గుప్పిటి నుంచి విడిపించాల్సి వచ్చింది. పరస్పర విరుద్ధంగా ఇలా వేమన చెప్పి వుంటాడా అనే సందేహం కలిగిన చోట్ల ఈ అంశం కూడా గమనంలో వుంచుకోవడం అవసరం. ఆ అభ్యుదయ భావాలను సహించలేని వారు భాష్యాలు మార్చడానికి ప్రయత్నించి వుంటారనడంలో ఆశ్చర్యమేమీ లేదు.

ఎందరు? అందుకే ఆయన వారసత్వం అమూల్యం. అసమానం. పరిశోధనలతో భర్త్రహరి చెప్పిన శౌర్య పద్ధతి మూర్ఖపద్ధతి వంటిదే వేమన శైలి అని కొందరనవచ్చు గాని అది అసంబద్ధమైన పోలిక. భర్త్రహరి రాజులపై కొంత నిష్ఠూరంగా రాసినా కొత్త విలువలేమీ చెప్పింది లేదు. ఆయన చెప్పిన శౌర్యం ధైర్యం అన్నీ కులీన లక్షణాలుగానే ధ్వనిస్తాయి. కాలం పరిమితుల వల్ల కులం వంటి అంశాల జోలికి వెళ్లింది లేదు. ఆ విషయంలో వేమన తన కాలం కన్నా చాలా చాలా ముందుకు నడిచాడు. 'కుండ కుంభమయ్యె కొండ పర్వతమయ్యె' అంటూ సంస్కృతీకరణను కూడా ఎత్తి చూపాడు. మాలల గురించి మరో మూడు వందలేళ్ల తర్వాత గురజాడ చెప్పింది అప్పుడే చెప్పేశాడు. 'మాలవానినంట మరి నీళ్లమునిగేరు' అనీ, 'మాలవానినేల మహిలోన నిందింప' అనీ చాలా చోట్ల ఆ ప్రస్తావనలు చేశారు. పైగా పండితులమని విర్రవీగేవారిని ఉద్దేశించి వాస్తవికతతో సంబంధం లేని చిలకపలుకుల వంటిదేనని గురజాడ చెప్పింది కూడా వేమన రాసిందే. 'శ్రమములోన పుట్టి సర్వంబు

ఇంతకూ వేమన ఏ కాలం వారు?

పండితులూ పరిశోధకులందరూ ఇంచుమించుగా వేమన 1650 ప్రాంతాలలో వాడని తేల్చారు గనక ఆ కాలాన్నే ప్రామాణికంగా తీసుకోవచ్చు.

వంగూరి సుబ్బారావు	- 1412-1480
శేషాద్రి వెంకట రమణ కవులు	-1460-1600
వేదం వెంకటకృష్ణ శర్మ	- 1565-1625
వేటూరి ప్రభాకరశాస్త్రి	- 1650
బండారు తమ్మయ్య -	1652-1725
రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ	- 1700
ఎన్.గోపి -	1655

తానౌను' అన్నప్పుడు 'శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైన నది' లేనేలేదన్న శ్రీశ్రీ గుర్తుకు రాకుండా వుండదు. 'అల్పబుద్ధివానికధికారం ఇవ్వడం', 'గణకులొప్పుకున్న గవ్వలు చెల్లడం', రాతిబొమ్మలకు రంగైన వలువలేలని ఆక్షేపించడం, శకునాలను ముహూర్తాలను తోసిపుచ్చడం ఇవన్నీ చూస్తే వేమన ఈ కాలం వాడే నా అని ఆశ్చర్యం కలుగుతుంది. సానుజాతమయ్యె సకల కులము అన్న వేమన పేరిట తొలి రోజుల్లో చాలా వూళ్లలో యువజన సంఘాలు గ్రంథాలయాలు నాటక సమాజాలు ఏర్పడి చైతన్యం పెంచడంతో పెద్ద మనుషులు తట్టుకోలేకపోయారు. వేమన రాసింది కవిత్వం కాదనీ, ఆయన చదువుకోలేదని రాయడం చూస్తే మన సమాజంలో సంప్రదాయ భావాలు ఎంతగా ఘనీభవించి పోయాయో తెలుస్తుంది. దేవుడిపేరుతో పెట్టే నైవేద్యాలన్నీ మనిషికోసమేగానీ,

విశ్వజనీనం

'విశ్వదాభిరామ వినురవేమ' అన్న మకుటుం వేమన్న పేరు తెలియని తెలుగు వారుంటారా? విశ్వద అన్న పదం కన్నడంలో విశ్వజనీనం అన్న దానికి పర్యాయపదమని చెప్పుకునే వివరణ సంతృప్తికరంగా వుంది. జగదభిరాముడు అన్న ప్రయోగం ప్రసిద్ధమేకదా అలాగే విశ్వదాభిరాముడు అని వుండొచ్చు. ఇక్కడ అభిరాముడంటే ఆసక్తుడనే. వేమన తన కవిత్వంలో చిత్రించిన సామాజికాంశాలలో చాలా భాగం ఇంకా కొనసాగుతున్నాయి. వాటినిర్మూలనకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. 104 ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించగల వైజ్ఞానిక విప్లవ వాతావరణం ఒకవైపు, కాలంచెల్లిన భావాలు అభిప్రాయాలు ఆచారాలు మరో వైపు రాజ్యమేలుతున్న సందర్భంలో మరోసారి వేమనను అధ్యయనం చేయడం అవసరం. అందుకే సాహితి స్రవంతి 2017 ఏప్రిల్ 30న మహాకవి శ్రీశ్రీ జన్మదినాన "వేమన సాహితీసమాలోచన" అనే సదస్సును నిర్వహిస్తున్నది. 187 ఏళ్ళక్రితం వేమన పద్యాలను అనంతపురం నుండే ప్యారిస్‌కు పంపారు. ఆ అనంతపురంలో ఈ సదస్సు జరగడం ఉచితంగా ఉంది. వేమన తన కాలం కన్నా ఎంత ముందున్నారో తెలుసుకోడానికి, మనం ఇవాళ ఆయన కన్నా ముందున్నామా, వెనుకున్నామా నిర్ణయించుకోడానికి ఈ సదస్సు మంచి అవకాశం.

ఈ సదస్సు సందర్భంగా ప్రజాశక్తి బుక్‌హౌస్ వారు 13 పుస్తకాలు ప్రచురించారు. అవి ఇవి.

1. వేమన పద్యాలు : సి.పి.బ్రౌన్ 1839 నాటి సంకలనం
2. వేమన : రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
3. ప్రజాకవి వేమన : ఎన్. గోపి
4. వేమన్న వెలుగులు : ఎన్. గోపి
5. నిత్యసత్యాలు వేమన పద్యాలు : కె.ఎల్. కాంతారావు, కె.ఉషారాణి
రాచపాళెం చంద్రశేఖర రెడ్డి సంపాదకత్వంలో
6. వేమన కవిత్వం - ఇతర తత్వవేత్తలు గుర్రంవెంకటరెడ్డి, పోచన రామిరెడ్డి
7. వేమన కవిత్వం - మానవత, విశ్వమానవత
8. వేమన కవిత్వం - సామాజికత
9. వేమన కవిత్వం - స్త్రీ
10. వేమన కవిత్వం - తాత్వికత
11. వేమన కవిత్వం - ఇతర భారతీయకవులు
12. వేమన కవిత్వం - ప్రాదేశికత
13. వేయివెలుగుల వేమన - వ్యాససంకలనం

దేవుడు తినడని చెప్పడం కాకుండా, అలాంటి అశాస్త్రీయమైన ఆలోచననుండి బయటపడిన మనిషే వికాసం పొందుతాడని పరోక్షంగా చెప్పాడు. ఆలోచనను అదుపులో పెట్టుకోవాలేకాని బోడిగుండు చేయించుకోవాల్సిన అవసరంలేదని హెచ్చరించాడు. ఒక్కొక్కసారి ఆలోచించి, పరిస్థితులను అంచనా వేసుకొని ఒదిగిపోవడమే వివేచనాజ్ఞానమని, వ్యక్తిత్వవృద్ధికి అది తోడ్పడుతుందని వేమన చెప్పాడు. 'అనువుగానిచోట అధికుల మనరాదు' 'యొదగి ఒక్క వంక యుండవలయును' అని చెప్పటంలో అననుకూలమైన పరిస్థితుల్లో అణిగిమణిగి ఉండాల్సిన అవసరాన్ని వేమన గుర్తుచేశాడు. ఇంటిలోకి వెళ్ళేటప్పుడు ద్వారందగ్గర తల వంచుకొని వెళ్ళడం మనకే శ్రేయస్కరం. ఇలాంటి వివేచనాజ్ఞానం కలిగి ఉండమని వేమన సాహిత్యం చెప్తుంది.

ఇదేవిధంగా మంచి ఆలోచనతో ఉండటం వల్ల, అబద్ధాలు ఆడకుండా సత్యవంతమైన జీవితం గడపటం (కల్లలాడుకంటే కష్టంబు మరిలేదు) వల్ల ఉప్పు, కర్పూరం ఒకేవిధంగా ఉన్నప్పటికీ వేరుచేసి చూసే దృష్టిని అలవాటు చేసుకోవడం వల్ల, దానగుణం వల్ల, పరిమితంగా ఆహారం తీసుకోవడం వల్ల, నైతికత వల్ల, స్నేహశీలత వల్ల, వ్యక్తిత్వవికాసం వృద్ధి చెందుతుందని అనేక పద్యాల్లో వేమన వివరించాడు. జీవితంలో రుణపార్శ్వం వైపు కాకుండా ధనపార్శ్వంవైపు చూడగలగడం మంచి వ్యక్తిత్వమని ఆయన చెప్పాడు. చంపదగిన శత్రువు కన్పించినా అతనికి కీడుచేయకుండా మంచి చేసి పంపిస్తే అతనిలో మార్పు వస్తుందని అంటాడు వేమన. గువ్వ కోసం శరీరాన్ని కోసిచ్చాడు కాబట్టే శిబిరాజు కీర్తి వార్తకెక్కిందని, మేలుచేసే వ్యక్తికి ఎప్పుడూ ఆ గొప్పతనం ఉంటుందని వేమన సిద్ధాంతం. గ్రియర్సన్ చెప్పినట్లు 'మానవుడు సగౌరవంగా ఈ భూమిలో తలయెత్తుకొని తిరిగి స్వతంత్రముగా మనవలయుననియే ఆయన వాంఛ, మానవస్వాతంత్ర్యం సమానత్వం ప్రతిష్ఠను ఆకాంక్షించే ప్రపంచ దార్శనిక మహాకవులలో వేమన సర్వోత్తముడు' అన్న మాటలు అక్షరసత్యాలు.

మానవీయం.. సామాజికం

వేమన నలిగినబాటలో నడిచిన కవికాదు. ఆయన తనదైన కొత్తదారిని, సొంతదారిని నిర్మించుకున్నారు. ఆయన వాణి, ఆయనబాణి ఆయనవే సమకాలిక సమాజాన్ని పౌరాణిక నేత్రాలతో దర్శించి, విశ్లేషించి కవిత్వం రాసి ఉంటే వేమనను గురించి ఇవాళ ఇంతగా మాట్లాడు కోవలసిన పని ఉండేది కాదు. ఆయన తనకాలపు సమాజాన్ని సామాజిక వైజ్ఞానిక నేత్రాలతో దర్శించాడు. విమర్శనాత్మకంగా విశ్లేషించాడు. ఆ చూపు నిశిత మైనది, మానవీయమైనది. హాస్యం అధిక్షేపం ఆయన కవిత్వ సాధనాలు. ఆడంబరం లేని అందమైన తెలుగు భాష ఆయన అభివ్యక్తికి గొప్ప కొరముట్టు. భాషాడంబర ప్రదర్శనమనే బలహీనతకు లోను కాకపోవడం వేమనలోని భాషా యోగిని పట్టిచూపుతుంది. వస్తువు, భావుకత, భాష అన్నీ సొంతమే. అరువు తెచ్చుకున్నవి కావు. ఆటవెలది పద్యం ఆయన కవిత్వవాహిక. సామాజిక పరివర్తన ఆయన గమ్యం. విమర్శనాత్మకత ఆయన గమనం, వేమనను వెలుగు లోనికి తెచ్చిన సి.పి.బ్రౌన్ "Vemana in Telugu Literature is what Lucian in Greek" (గ్రీకు సాహిత్యంలో లూషన్ ఎలాంటి వారో తెలుగు సాహిత్యంలో వేమన అలాంటివారు) అన్నారు. సాంఘిక, సాంస్కృతిక, తాత్విక పరిస్థితులు - ప్రతిబింబిస్తున్నాయి. అప్పటి మానవ సంబంధాలు, వాటిని నడిపిస్తున్న శక్తులు ఆయన కవిత్వంలో మనకు దర్శనమిస్తాయి. వేమన తన కవిత్వంలో ప్రస్తావించిన, విమర్శించిన అనేకాంశాలు ఏదో ఒకరూపంలో- యధాతథంగాగాని, రూపం మార్చుకొనిగాని, మరింతముదురు రూపంలోగాని- ఇంకా మన సమాజంలో కొనసాగుతూనే ఉన్నాయి. సాంఘిక వివక్షలు, ఆర్థిక అసమానతలు, రాజకీయ రుగ్మతలు, దొంగ గురువులు, సాంస్కృతిక మరుగుజ్జుతనం, మానవస్వార్థం, దురలవాట్లు, విగ్రహారాధన, సామాజిక సంఘర్షణలు, మానసిక కల్మషాలు, విలువల పతనం, ఆడంబరాలు, కక్షలు, కార్పణ్యాలు సమాజానికి ఎంత హాని చేస్తాయో నాలుగువందల ఏళ్ళ క్రితమే గుర్తించి హెచ్చరించిన వైతాళిక కవి వేమన. ఇవి ఇలాంటివి మన సమాజంలో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అందుకే వేమన ఈనాటి అవసరం. నాటికి నేటికీ తెలుగు వాడికీ వేడికీ వడికీ వరవడి వేమనే. ఆనాటికి బహుశా ఈ నాటికి కూడా వేమనతో పోల్చదగిన మరో ప్రజాకవి మనకు కనిపించరు. తమ తమ కోణాల్లో బాణీల్లో మహోన్నత శిఖరాలధిరోహించిన మహాకవులు కూడా ఆయన పదును ముందు పలుకుల ములుకుల ముందు నిలవడం కష్టం . అందులోనూ అన్ని రంగాలనూ స్పృశించిన వారు, అనుక్షణం గుర్తుకు వచ్చే శాశ్వత వాక్యాలు సృష్టించిన వారు మరిలేరు. తెలుగు భాషలో వేమన పద్యచరణాలు సామెతలుగా మారిపోయాయి. నానుడులుగా స్థిరపడిపోయాయి. ఎందుకంటే అవి జీవితంలోంచి వచ్చాయి. జీవితంలో నిల్చిపోయాయి. జీవితసత్యాలై పోయాయి.

\- స్నేహ డెస్క్

వింత లోకం

రంగు లేని కాఫీ



కాఫీ ఇష్టమే గానీ పళ్లే పాడవుతుంటాయని ఇక కంప్లైట్ ఉండదేమో. ఎందుకంటే రంగు లేని కాఫీని తయారుచేశారు డేవిడ్, ఆడమ్ నాగీలు. స్లొవేకియాకు చెందిన ఈ అన్నదమ్ములు స్ట్రాంగ్ కాఫీ అంటే పడిచస్తారట. అలాగే పళ్లు కూడా ముత్యాల్లా మెరిసిపోతుండాలని ఉండేదట. అందుకే ఈ క్లియర్ కాఫీని వడగట్టేశారు. అత్యంత నాణ్యమైన అరబిక్ కాఫీ గింజలు, మంచి నీళ్ళతో తయారుచేసే ఈ కాఫీలో ఎటువంటి ప్రిజర్వేటివ్‌లు, కృత్రిమ చక్కెర, ఫ్లేవరులుండవు. కాఫీ రంగు అని ఓ పేరు పెట్టేసుకున్నాక ఇలా రంగులేని కాఫీ ఏం బావుంటుందనకండి ఎందుకంటే కాఫీ మాత్రం ఘుమఘుమలాడిపోతుందని భరోసా ఇస్తున్నారు. ధర ఎక్కువైనా ఓసారి రుచి చూడాలని కస్టమర్లు అప్పుడే ఎగబడిపోతున్నారు కూడా. ఈ రోజుల్లో ఆర్డరిచ్చిన అరగంటకే ఫుడ్డూ, డ్రింకూ దొరుకుతుంటే... వీరి కనిపించని కాఫీ మాత్రం రుచి చూడాలంటే నాలుగు రోజులు వేచి చూడాల్సి వస్తోంది. అంత డిమాండ్ పెరిగిపోయింది. ప్రస్తుతానికి యూకే, స్లొవేకియాల్లో అమ్ముడవుతోన్న ఈ కాఫీని అందరికీ అందించాలని అన్నదమ్ములిద్దరూ అనుకుంటున్నారు. ఆరంభ ఆశ్చర్యంలో ఏదో తాగేస్తున్నారు కానీ కాఫీ... కాఫీ రంగులో లేకుంటే తాపీగా గొంతు దిగదనేవారూ ఉన్నారు. రంగులేని కాఫీ వచ్చినా... కాఫీ రంగు మాత్రం క్లియర్ కాకుంటే చాలు.

జీబ్రా గేట్లు

ఇక్కడే కాదండోయ్ చైనాలోను రోడ్లపై చిందరవందరగా తిరిగేయడం బాగా అలవాటైపోయిందట. ట్రాఫిక్ న్యూసెన్స్‌తోపాటు యాక్సిడెంట్లయ్యి ప్రాణాలు పోతున్నాయట. అందుకే జీబ్రా లైన్ల దగ్గర ఎప్పుడు పడితే అప్పుడు పడి పరుగెత్తకుండా ఆటోమేటిక్ గేట్లను పెడుతున్నారు. నడకకు ఓకే అనే సిగ్నల్ పడితేనే అవి తెరుచుకుంటాయి. అంతకుముందు తిన్నగా నడిపించేందుకు అధికారులు చాలా ప్రయత్నాలే చేశారు కానీ ఏవీ వర్కవుట్ కాలేదు. పచ్చ టోపీలు తగిలించడం, నడకదారి మీద ఎర్రగీతలు వేయడం, శవ పంచనామా గుర్తుల్ని అలాగే విడిచిపెట్టడం, విరిగి పోయిన బొమ్మల్ని ఉంచడం వంటివి ఎన్నో క్రియేటివ్ థింకింగ్‌లే చేశారు కానీ 'బాప్‌కా రోడ్' అంటూ ఇష్టమొచ్చినట్టు రోడ్లపై తిరగడం మాత్రం ఆగలేదు. హుబే ప్రావిన్స్‌లోని వుహాన్‌లో తొలుత ఇలా ఆటోమేటిక్ గేట్లను ఏర్పాటు చేశారు. సబ్‌వే స్టేషన్లలో కనిపించే ఈ గేట్లు ఇలా రోడ్ల పక్కకు వచ్చేశాయి. సరే బాగుంది కానీ గేట్ దూకి వెళితే.. లేదా దాని చుట్టూ తిరిగి వెళితే అని అడిగితే అలా చేసినవారి ముఖాలు స్పష్టంగా కనబడేలా పక్కనే ఉన్న పెద్ద బిల్‌బోర్డ్‌లపై ప్రదర్శించి అవమానిస్తారట. సీసీ టీవీ సర్క్యూట్‌లు ఎప్పుడూ నిఘా వేసే ఉంటాయట. ఓర్నీ ఇట్టాంటివి ఎన్ని చూడ్లే... అయినా ఫేస్‌లు బాగా ఫోకస్ అయ్యేలా అంత పెద్దగా పెడితే అదో గౌరవం కాదూ అనుకునే ప్రబుద్ధులూ కావాలనే బిల్‌బోర్డులు ఎక్కేస్తున్నారట. నడక, నడత మారదే..!

పేడ వస్త్రాలు

పేడతో దుస్తుల్ని తయారుచేయొచ్చా! అన్న డౌటే వద్దు. అలా రూపొందించినవి అప్పుడే ఫ్యాషన్ షో ర్యాంప్ కూడా ఎక్కేశాయి. నెదెర్‌ల్యాండ్స్‌లోని ఐదెన్‌హోవెన్‌కు చెందిన డిజైనర్ అయిన జలీలా ఎస్సైదీ తన బయోఆర్ట్ ల్యాబ్‌లో పేడను బయోడిగ్రేడబుల్ మెటీరియల్‌గా మార్చింది. పశువులు తిన్న పచ్చికలోని సెల్యూలోజ్‌ను వేరుచేసే పద్ధతిని ఆమె కనుగొంది. కొన్ని ఆమ్లాలను ఉపయోగించి సెల్యూలోజ్ ఎసిటేట్‌ను తయారుచేసింది. ఇదో సహజ ప్లాస్టిక్ ద్రవం. దీన్నుంచి ఫైబర్‌లను తయారుచేసి వాటిని దుస్తులలకు గానీ, బయో-ప్లాస్టిక్‌లుగా గానీ మార్చొచ్చు. ఫ్రీజ్-డ్రైడ్ పద్ధతిలో ఏరోజెల్‌ను తయారుచేయొచ్చు. దుస్తులు ఉపయోగించే వస్త్రాన్ని మెస్ట్ అని పిలుస్తున్నారు. మెస్ట్ అంటే డచ్‌లో పేడ అని అర్థం. శిలాజ ఇంధనాల నుంచి తయారుచేసే ప్లాస్టిక్‌లాంటిదే అయినా ఇది బయోడిగ్రేడబులే. అంటే కొంత కాలానికే అది మట్టిలో కలిసిపోతుంది. పర్యావరణానికి మేలు చేసే ఈ ఆవిష్కరణకే కాదు దానితో అందమైన దుస్తుల్ని రూపొందిస్తున్న ఎస్సైదీ ప్రతిభకు ముగ్ధులవుతున్నారు ఫ్యాషన్ ప్రేమికులు. ఎస్సైదీకి గ్లోబల్ చేంజ్ అవార్డుతోపాటు ఆరు కోట్ల రూపాయల బహుమతి లభించింది. 3-డి ప్రింటింగ్‌కు అనువుగాను మార్చేందుకు, వంతెనలు లాంటి అతిపెద్ద నిర్మాణాలకు పనికివచ్చేట్టు ప్రయోగాలు చేస్తోంది ఎస్సైదీ. ప్రస్తుతం ఆవు పేడతో చేసినా పందులు ఇతర జంతువుల వ్యర్థాలతోను మెటీరియల్ చేసే పనిలో పడింది. పేడకు మంచి విలువ దక్కించిన ఈ ఆవిష్కరణ ఎన్ని సంచలనాల్ని చేస్తుందో చూడాలి. ఒక్క మాట... ఈ దుస్తుల నుంచి పేడ వాసన రాదులెండి.

ప్రాణం కోసం పరుగు

ప్రపంచంలోని కోట్ల మందిలో కేవలం 100లోపు మందిలో మాత్రమే గుర్తించిన ఓ అరుదైన వ్యాధితో జీవన్మరణ పరుగు పందెం ఆడుతున్నాడు ఏడేళ్ల చిన్నారి జేక్ వెల్లా. బతికేందుకు అతి చిన్న వయస్సులోనే ట్రయథ్లాన్‌గా మారి.. నిత్యం జీవన్మరణ పోరాటం సాగిస్తున్నాడు. రోజుకో పుట్టుక అయిన అతడి జీవితంలో ఈ ప్రాణం కోసం పరుగు చాలామందిని చలింపజేసింది. ఎందరికో స్ఫూర్తినిచ్చింది. అందరూ అతడు నిండు జీవితం చూడాలని కోరుకుంటుంటే... అతడమో ఆ విషయాన్నీ దాటి ట్రయథ్లాన్ పోటీల్లో పాల్గొని దేశానికి పతకాలు తేవాలని కలలు కంటున్నాడు. మాల్టాలోని మెడిటేరానియేన్ ఐలాండ్‌కు చెందిన జేక్ వెల్లా విజేత కథ మీ కోసం.

జేక్ వెల్లాకు 'రోహడ్' అనే జన్యుపరమైన అరుదైన వ్యాధి ఉందని రెండున్నరేళ్ల క్రితం వెలుగు చూసింది. అతని బరువును నియంత్రించడం నాడీ వ్యవస్థకు సాధ్యం కాని దయనీయ స్థితి. అకస్మాత్తుగా అతని ఆహారపు అలవాట్లు మారిపోయాయి. నియంత్రించలేని ఆకలి. తీసుకున్నది కొద్ది మొత్తమే అయినా కొవ్వు విపరీతం పెరిగిపోయి జీవ క్రియలకు సమస్యగా మారే ప్రమాదం. ఐదేళ్ల వయసు వరకు జేక్ బానే ఉన్నాడు. కానీ అప్పుడు కేవలం ఆరు నెలల్లోనే 10 కిలోల బరువు అమాంతంగా పెరిగిపోయాడు. ఎక్కడో తప్పు జరుగుతోందని గ్రహించిన తల్లిదండ్రులు మారుస్క, జోసియా బరువు తగ్గేందుకు వీలుగా వివిధ సలాడ్లను ఇవ్వడం ప్రారంభించారు. ఆహారంలో కూడా మార్పులు చేసేశారు. అయినా బరువు విపరీతంగా పెరిగిపోతున్నాడు. ఇలాంటి అరుదైన వ్యాధి లక్షణాలను మరో బాలికలో ఉందని జేక్ తల్లి మారుస్కాకు తెలిసింది. ఇలాంటి కేసులు ప్రపంచ



వ్యాప్తంగా 75లోపే వెలుగు చూస్తే, అంతా 22 ఏళ్లలోపు మృత్యువాత పడుతున్నారు. ఇంత విషమ పరిస్థితి తన కొడుక్కి ఎందుకు వచ్చిందోనని తల్లిదండ్రులు తల్లడిల్లారు. ఆ తర్వాత ధైర్యం కూడదీసుకుని కొడుకుని బతికించుకునేందుకు రోజూ ఓ జీవిత కాలం ప్రయత్నాలే చేస్తున్నారు.

పరుగు.. పందెమైంది

జేక్ వెల్లా ఫిట్‌గా ఉంటే వ్యాధి తీవ్రత కాస్త తగ్గుతుంది. తనెప్పుడూ ఏదో వ్యాయామం చేస్తునే ఉండాలి. అలా యాక్టివ్‌గా ఉంటుంటే బతికించుకోవచ్చనే ఆలోచన తల్లిదండ్రులది. కొడుకు ప్రతి రోజూ ప్రాణాలతో మిగలడమనే వ్యథ వారిది. అప్పుడు ట్రయథ్లాన్ పోటీల విషయం గుర్తొచ్చింది తల్లిదండ్రులకు. పూర్తి స్థాయి ఫిట్‌నెస్‌కు, బరువు నియంత్రణకు ట్రయథ్లాన్ మార్గమని భావించారు. వారంలో మూడుసార్లు మాల్టా యూత్ ట్రయథ్లాన్ అసోసియేషన్ వారితో కలసి శిక్షణ తీసుకుంటాడు. జేక్‌కు అది రెండో కుటుంబమైంది. రోజు పరుగు తీయడం.. ఆ తర్వాత సైక్లింగ్, స్విమ్మింగ్ జేక్ రోజువారీ జీవితంలో ఎక్కువ సమయం తీసుకుంటాయి. ట్రయథ్లాన్‌గా మారినా స్కూల్‌ను వదల్లేదు జేక్. అతడికి భవిష్యత్తుపై కొండంత ఆశ ఉంది. చదువే కాదు ఓ ప్రొఫెషనల్ ట్రయథ్లాన్‌గా ఎదిగి దేశానికి పతకాలు తేవాలనే గొప్ప లక్ష్యం కూడా ఉంది జేక్‌కు. బ్రిటన్‌లో ప్రఖ్యాతి గాంచిన ట్రయథ్లాన్ బ్రదర్స్ అలెస్టర్, జానీ బ్రౌన్లీలకు జేక్ వీరాభిమాని. ఓ పందెంలో వారిలో ఒకరు గెలిచే అవకాశమున్నా ఫినిష్ లైన్ దగ్గర ఆగిపోయి గాయపడిన సోదరుడు గీత దాటే అవకాశాన్ని కల్పించి అభిమానుల్ని గెలుచుకున్నారు. ఈ విషయం తెలిసే జేక్‌కు వారో మార్గదర్శకులయ్యారు. వారిని కలిసేందుకు కూడా వెళ్లలేని పరిస్థితి జేక్‌ది కావడంతో వారే స్వయంగా వచ్చి అతని కలిసి ధైర్యానిచ్చారు. అంతకుముందు ఓసారి జేక్ ఓ పరీక్ష కోసం మాల్టా నుంచి లండన్ వెళ్లాల్సివచ్చింది. అప్పుడు కొన్ని రోజులు వ్యాయామం ఆపేశాడు. ఆ సందర్భంలో బాగా బలహీనపడి వెంటిలేటర్ మీద కొన్ని రోజులు వెళ్లాడు. ట్రయథ్లాన్ పోటీల్లో జేక్‌ను సిద్ధం చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ముందుకొచ్చారు. బాలుడి ధీనగాథను సోషల్ మీడియాలో తెలుసుకున్న చాలామంది జేక్ బతుకు పోరాటాన్ని చూసి చలించిపోయారు. అతడి పట్టుదల చూసి అభిమానులైపోయారు. జేక్ పరిస్థితి తెలీక కొందరు వెక్కిరిస్తుంటారు. వాటిని కూడా తేలిగ్గా తీసుకునే పరిపక్వత వచ్చేసింది జేక్‌కు. సాధారణంగా ఈ కండిషన్ ఉన్నవారికి మానసిక సమస్యలు వస్తాయి కానీ జేక్ ప్రస్తుతానికి సాధారణంగానే కాక తన వయస్సు కన్నా మరింత పెద్దరికంగా ఉండటం తల్లిదండ్రులకు కాసింత ఓదార్పు. అతడి పోరాటంలో ఓ పాజిటివ్ లక్షణం. జేక్ ఇప్పటి వయస్సు నాటికి మిగతా రోగులు వెంటిలేటర్ల మీద ఉండేవారు. కానీ జేక్ ట్రయథ్లాన్‌లను పూర్తి చేయడం కూడా అతడి ఆరోగ్యం విషయంలో మరో మంచి సంకేతం. జేక్‌ను ఉత్సాహపరిచేందుకు తండ్రి జోసీ కూడా ట్రయథ్లాన్‌ల్లో పాల్గొంటున్నాడు.

– ఈశ్వర్ నెట్టెం



సృజన లోత్ర

స్వర్ణయుగపు సౌరభాలు వెదజల్లడానికి కారణాలు ఆ రోజుల్లో నిర్మాతా దర్శకులకున్న
కోవకి చెందిన వ్యక్తుల్లో ప్రధానంగా చెప్పుకోవలసిన వారు నాగిరెడ్డి, చక్రపాణి. విజ
అనిపిస్తుంది. ఆ ప్రాంగణంలో ఎదిగే ప్రతి మొక్క కళారూపమే... అక్కడ తిరుగాడే ప్ర
పోషిస్తున్న రోజులవి. అప్పుడే '

ఇదో మజిలీ

కాశీ మజిలీ కథల్ని ఆధారంగా తీసుకుని పింగళివారు ఓ కథ చెప్పారు. ఆ కథ చక్రపాణి గారికి నచ్చేసింది. నాగిరెడ్డి గారికి అంతగా నచ్చలేదు. ఈ మాయలూ, మంత్రాలూ ఈ రోజుల్లో నమ్ముతారా? ఆలోచించు చెక్కప్పా? అంటూ వెళ్లిపోయారాయన. చక్రపాణిగారు కాశీమజిలీ కథలు రాసిన మధిర సుబ్బన్నదీక్షితుల్ని పిలిపించి సంప్రదించారు. ఈ సినిమా గొడవలేం పట్టని దీక్షితులు సినిమాకి అనుకూలంగా కథని ఎలా మలచాలో తెలీక తికమకపడి తిరుగుముఖం పట్టారు. ఒకానొక సమయంలో సినిమాని డ్రాప్ చేసుకుందామనుకున్నారు. కానీ ఎందుకో సినిమా మీద గట్టి నమ్మకం వుంది. అప్పటికే ఆ సంస్థలో పనిచేస్తున్న చదువరి, సినీ విశ్లేషకుడు, రచయిత అయిన కమలాకర కామేశ్వరరావు కథాచర్చ పట్ల ఆసక్తి చూపిస్తూ వుండేవాడు. ఇంకేం! చిన్న కొమ్మ దొరికింది. ఇంక ఈదేయొచ్చు అనుకున్నారు చక్రపాణి. కె.వి.రెడ్డి చక్రపాణి, పింగళి కమలాకర నలుగురూ కథ మీద కూర్చున్నారు. కథ అద్భుతంగా వస్తోంది. ఇదేదో సంచలనం సృష్టించేలా వుందనిపించింది. అందుకే తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి మొదలుపెట్టారు. నిర్మాణానికి చకచకా పనులు జరిగిపోతున్నాయి. యన్.టి.రామారావు, మాలతి, సియస్ఆర్, సావిత్రి, గిరిజ, అంజి, సురభి కమలాభాయి, రేలంగి పద్మనాభం క్యాస్టింగ్ ఫిక్స్ అయిపోయింది. ఒక్క మాంత్రికుడి పాత్ర మాత్రం ఎవరేస్తారు? అన్న డైలమాలో వున్నారు. నాగిరెడ్డి గారికి నమ్మకం వుంది. యస్వీఆర్ చదువరి. థియేటరు అనుభవం వుంది. ఆ పాత్ర పండించగలడు అనే భరోసా ఇచ్చాడు రెడ్డి గారు. 'ఇటువంటి సినిమాలకు పాటలే ప్రాణం. పాటలన్నీ హిట్ అయితే సగం సినిమా హిట్ అయినట్టే. ఘంటసాల మాస్టారైతే నెమ్మదస్తుడు సంగీతంలో మంచి పట్టున్నవాడు. ఆయన్నే సంగీతం చేయమని చెప్పారు రెడ్డి గారు. చక్రపాణిగారి మనసులో వున్న మాటనే ఆయన సెలవిచ్చారు. కెమేరా పనితనం ఎక్కువ అవసరం. మాయలూ మంత్రాలూ ట్రిక్కు ఫోటోగ్రఫీ ఈ గొడవలన్నీ వున్నాయి. వీటిని సమర్థవంతంగా నిర్వహించాలంటే వృత్తి
వుండాలి. అటువంటి వ్యక్తి మార్కస్ బార్ట్లే! యూనిట్ ఫిక్స్ అ

కథలోకి వెళితే...

కాశీమజిలీ కథ-కాలక్షేపం కథ అని తీసిపారేయలేం. అ
రాకుమారికీ మధ్య ప్రేమేమిటి? రాకుమారి కూడా అనివా
కోటలో జరుగుతున్న దౌర్జన్యాల వలన తోటరాముడ్ని (
ఆమెను పెళ్ళాడాలంటే సకల సంపదలు
షరతుపెట్టడమేమిటి? తోటరాముడు తన అనుచరుడు
ఆశ్రయం పొందడం, నేపాళ మాంత్రికుడు కుటిలబుద్ధితో
అతడ్నే పాతాళ భైరవికి బలి ఇచ్చి రాకుమారిని
నిత్యయవ్వనుడిగా నిలచిపోదామనుకుంటాడు. ఇక
తిరుగుతుంది. ఎవరు తీసుకున్న గోతిలో వారే పడతారు. మాంత్రికుడు తోటరాముడి చేతిలో బలి అయిపోతాడు. కథానాయకుడు తోటరాముడు రాకుమారిని పెళ్లిచేసుకుంటాడు. ఇదీ కథ! కథలో ఏ తికమకలూ వుండవు. కానీ కథ నడిపించడంలో దర్శకుని ప్రతిభ అద్భుతం! అనితరసాధ్యం! పాతాళభైరవిగా గిరిజ కనిపించింది. ఆమెది ఒకటే డైలాగ్. నరుడా! ఏమి నీ కోరిక? అంటుంది. సాహసం సేయరా ఢింబకా! చాలా ప్రచారం పొందింది. ఇప్పటికీ పల్లెటూళ్లలో సాహసం సేయరా ఢింబకా అనే మాట వాడుకలో వుంది.

పాత్రల తీరు

ఇందులో నటీనటులంటూ ప్రత్యేకించి కనిపించరు. పాత్రల్లో ఒదిగిపోయి కనిపిస్తారు. స్ఫురద్రూపి యన్.టి.ఆర్ గురించి చెప్పేదేముంటుంది? మాలతి సీనియర్
నటి. సురభి కమలా భాయి, సి.యస్.ఆర్ గురించి చెప్పవ
ఇందులో బాలకృష్ణ(అంజిగాడు)కి యన్.టి.ఆర్ అనుచ
పేరొచ్చింది. అలాగే మాంత్రికుడి శిష్యుడిగా అప్పుడే ఘ
ప్రవేశించిన పద్మనాభానికి గుర్తింపు వచ్చింది. ఇందులో ప్రత్యే
వుంది. అదే మాంత్రికుడి పాత్ర. దీనికి ఎవరు సరిపోతా
ఆలోచించారు. యస్.వి. రంగారావు చదువుకుంటున్న రోజు
డ్రామాలు ఆడేవాడు. మంచి పేరుంది కూడా. ఇంగ్లీషు ఏ

...ల్లో పుట్టి..

అంకితభావం. సినిమాని ఎంతో గొప్ప కళగా ఫీలయ్యేవారు నిర్మాతలు. ఈ
యు వాహిని స్టూడియోస్ సినిమా సినీ తల్లి కోసం నిర్మించిన ఆలయంలా
తివ్యక్తి కళాకారుడే! ప్రతిభ వున్న కళాకారులందరికీ నెల జీతాలిచ్చి పెంచి
తాళ భైరవి' పుట్టింది.

– ఇమంది రామారావు
9010133844

ి ఆరాధించేవాడై
యిపోయింది.

సలు తోటమాలికీ
కారణాల వలన
ంచడమేమిటి?
సంపాదించాలని
పాళమాంత్రికుని
్యనిగా స్వీకరించి
పెళ్ళి చేసుకుని
కథ అడ్డు

ఎలా చేయాలో, ఓవర్ ప్లే ఎలాచేయాలో తెలిసిన వ్యక్తి. పాతాళభైరవిలో మాంత్రికుడి పాత్రని గురించి చాలా పరిశోధన చేశాడు. వేషం ఎలా వుండాలి? ఎలా మాట్లాడాలి? ఎలా చూడాలి? ఎలా కనుబొమ్మలు ఎగరేయాలి? ఎలా నవ్వాలి? ఇలా ప్రతిచిన్న విషయం మీదా చాలా జాగ్రత్తలు తీససకున్నాడు. షెల్లాక్ ఒక ఇంగ్లీషు నటుడు. విరివిగా డ్రామాలు వేస్తుండే వాడట. ఆ డ్రామాలు ఆయన అభినయం కోసమే సంవత్సరాల తరబడి ప్రదర్శించబడుతుండేవట. అతడి ప్రభావమూ మాంత్రికుడి పాత్రలో ఎస్వీఆర్‌పై ఉంది. ఎలాగైతేనేం? మాయల మాంత్రికుడు ఇప్పటికే మన కళ్లముందర మెదుల్తున్నట్లనిపిస్తుంది.

మార్కస్ బార్ట్లే పనితనం

నిజం చెప్పాలంటే మనం మార్కస్ బార్ట్లేకి ఎంతో రుణపడివున్నాం.

ఇప్పటిలా సాంకేతికంగా అభివృద్ధి చెందని రోజులు. వున్న వసతులతో అంత అద్భుతంగా చిత్రీకరించడం అంటే అది గొప్ప విషయమే! పాతాళభైరవి ఎపిసోడ్ చూసి పిల్లలు భయపడేవారు. అలాగే యస్వీఆర్ నటన చూసి తుళ్లిపడేవారు భయంతో... ఈ సినిమా ఒక ఇంద్రజాలంలా అనిపిస్తుంది. యన్.టి.ఆర్. అందమైన చందమామలా వుంటాడు. మాలతి సరేసరి. ఉజ్జయినీ నగర ఉద్యానవనాల్ని. తోటరాముడి ప్రేమావేశాన్నీ కళ్లకు కట్టినట్లు చూపించాడు. ఘంటసాల మాస్టారి స్వరరచనలో వచ్చిన పాటలకు మార్కస్ బార్ట్లే ప్రాణం పోశాడు. ఎంత వీనుల విందుగా పాట వుందో... అంత మధురంగా తెర మీద కనిపించేలా చేశాడు బార్ట్లే.

పాటల విందు

పాతాళభైరవి సినిమాకి ఘంటసాల మాస్టారు గొప్ప పాటలని అందించారు. అన్ని పాటలకు అమర్చిన సంగీత సౌరభం అజరామరం! 'తీయని ఊహలు ఊయలలూగే వసంతగానమే హాయి' ఆ రోజుల్లో యువతులు ఎక్కువగా పాడుకునే పాట. 'కలవరమాయే మదిలో నా మదిలో' ఇది నిత్య యవ్వనంగా వుండే పాట. అటువంటి మరో పాట 'ఎంత ఘాటు ప్రేమయో....' ఇప్పటికీ ఆ పాట మార్మోగుతుంది. 'వినవే బాల... నా ప్రేమగోల' రేలంగి స్వయంగా పాడిన పాట. 'ప్రేమకోసమై వలలో పడెనే పాపం పసివాడు...' ఎక్కడ చూసినా ఈ

లసిన పని లేదు.
రుడిగా మంచి
లిం ఇండస్ట్రీలో
కమైన పాత్రొకటి
రని చాలాకాలం
ల్లో షేక్స్‌పియర్
ంట్, అండర్ ప్లే

పాటే....ముఖ్యంగా హరికథలూ బుర్రకథల్లో ఎక్కువగా వినిపించేవారు. హాయిగా..లీల, ఘంటసాల పాట. చివరిగా 'కనుగొనగలనో లేనో ప్రాణముతో సఖినీ..' ఈ పాటలన్నిటిలో ఘంటసాల మాస్టారి ప్రతిభనీ పింగళి వారి తపస్సుని చూడొచ్చు. పింగళి వారి చతురతకి నిదర్శనం ఇది! సాహసం సేయరా ఢింభకా! మాంత్రికుని ప్రాణం పిట్టలో వున్నదిరా ఢింభకా! జనం అడిగింది మనం శేయవలెనా? మనం శేసింది జనం చూడవలెనా? ఎందుకో పింగళికి 'స'కి బదులు 'శ' వాడటం విశేషం! పింగళి జీవితంలో ఈ చిత్రం మకుటాయమానంగా నిలిచిపోతుంది.

ఎన్నో అద్భుతాలు

మొదట్లో ఈ చిత్రాన్ని అక్కినేని నాగేశ్వరరావునీ, అంజలినీ హీరోహీరోయిన్లుగా పెట్టి తీద్దామనుకున్నారు. కానీ నాగిరెడ్డి గారికి యన్.టి.ఆర్. మానస పుత్రుడు లాంటి వాడు. అందుకే రెడ్డిగారి నిర్ణయానికి ఓటు వేశారంతా. ప్రతినాయకుడి పాత్రలో మాంత్రికుడిగా ముక్కామల అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ఆ పాత్ర యస్వీఆర్‌ని వరించింది. యస్వీఆర్ కూడా ఈ పాత్రని గురించి చాలా హోమ్ వర్క్ చేశాడు. చాలెంజ్‌గా తీసుకున్నాడు. సమర్ధవంతంగా చేశాడు. అందుకే చరిత్రలో నిలిచిపోయాడు. ఈ సినిమా రిలీజైన ప్రతి థియేటర్‌లోనూ సిల్వర్ జూబ్లీయే. పాతాళభైరవి ఫోబియా పట్టుకుంది.

1952లో భారతదేశంలో జరిగిన తొలి అంతర్జాతీయ చిత్రోత్సవంలో దక్షిణ భారత దేశం నుంచి ప్రాతినిధ్యం వహించిన తొలిచిత్రంగా 'పాతాళభైరవి'ని చెప్పుకోవచ్చు. ఈ సినిమాతోనే యన్.టి.ఆర్, మాలతి యస్వీఆర్ మంచి స్టార్లు అయ్యారు.

రాకుమారి వ్యథ

పాతాళభైరవి చిత్రం గురించి ఇంత చెప్పుకున్నాక మాలతి జీవితం గురించి ప్రస్తావించకుండా వుండలేం... ఆమె ఎంత వైభవాన్ని చవిచూసిందో అంత దరిద్రాన్ని చూసింది. ఆదరించే దిక్కులేక... ఆదుకునేవారు లేక అష్టకష్టాలు అనుభవించింది. సహాయం కోసం ఒకసారి... క్రిష్ణ పాతాళభైరవి సినిమా తీస్తున్నప్పుడో, రేఖ మాలతి ధరించిన పాత్ర చేస్తున్నపుడో వెళ్లి పుష్పవల్లిని కలిసింది. ఎంతో కొంత సాయం చేద్దామనుకుంది రేఖ తల్లి. అయితే రేఖ ఏవో చికాకుల్లో వుండటం కారణంగా విసుక్కుంది. ఆ మాటలు తనని వుద్దేశించి అనుకుని చెప్పాపెట్టకుండా దారి ఖర్చులకూ లేకున్నా తిరుగుముఖం పట్టింది మాలతి. నిజం తెలుసుకున్న రేఖ బాధతో బొంబాయి అంతా కలియతిరిగింది. కనిపించ లేదు. చివరి రోజుల్లో రంజిత్ థియేటరు పిట్టగోడని ఆనుకుని నాలుగు పరదాలు కప్పుకుని తలదాచుకుంటే... గాలివానకి.. ఆ పిట్టగోడ కూలి ప్రాణాలు వదిలింది... పాతాళభైరవి రాకుమారి....!!

ఉషోదయ ఛాయలు రాకముందే

మొగ్గలు పువ్వులుగా వికసించకముందే
ఎవరెలా ఉన్నా...తనవాళ్లు ఏమైపోతున్నా
నిద్దురమానైనా..నిద్దురలేకపోయినా...
ఆ పాదాలు వేగంగా పరుగెత్తాల్సిందే!
గుమ్మంలో రాలిన చెత్తాచెదారాన్ని ఊడుస్తూ
చిందరవందరగా చెల్లాచెదురైన పక్కల్ని సరిచేస్తూ
మసిబారిన బట్టల్ని ఉతికి ఆరబెడుతూ
రాత్రి తిని వదిలేసిన పాత్రల్ని కడిగేస్తూ
పొగలూరే వేడి వేడి బెడ్ కాఫీని అందిస్తూ
మనల్ని నిద్రలేపాల్సిందే!!
తొందరగా రాలేదని చిందులు త్రొక్కినా
పనిసరిగా చెయ్యలేదని గొణిగినా
నిమిషానికో పేరుపెట్టి ఎద్దేవా చేసినా
ఎత్తిపొడుపు మాటలన్నిటినీ మౌనంగా భరిస్తూ
వెట్టిచాకిరీ చెయ్యాల్సిందే!
కూరలు తరిగేటప్పుడు
నడుమొంపుల్ని దాచుకుంటూ
ఆశగా చూసే చూపుల్ని తప్పించుకుంటూ
ఊడ్చేటప్పుడు వీపుపై పడే
కామపు చేతుల్ని విదిలించుకుంటూ
పనిపిల్లగా వెళ్లి పసిపిల్లగా అవతరిస్తూ
జీవితాన్ని గడపాల్సిందే!!
మిగిలిపోయిన అన్నాన్ని
పంచభక్ష్యపరమాన్నంగా భావిస్తూ
పాత చీరిస్తే అదే పట్టుచీరంటూ
సంబరపడిపోతూ
జీవనోపాధి కోసం రేయనకా...పగలనకా
గడపలెక్కుతూ ఉండాల్సిందే!
పాపలకు ఆయాలుగా అవతరిస్తున్నా
వృద్ధాశ్రమంలో వృద్ధులకు
చేదోడు వాదోడై సేవలందిస్తున్నా...
అటు ఇళ్లలోనూ, ఇటు కార్యాలయాల్లోనూ ఊడిగం చేస్తున్నా
తన ఆనందాలకు ఒక సెలవు లేదు
జ్వరమొచ్చినా..
జబ్బు చేసినా...
అనునిత్యం మర యంత్రంలా పని
చెయ్యాల్సిందే!!
యుగాలు మారుతున్నా
తరాలు అంతరించిపోతున్నా
పనమ్మాయి అంటే
మన పనుల్ని చేసే అమ్మాయని
ఆమె కూడా ఓ ఆడదేనని !!
అర్థమయ్యేదెప్పుడు?

-చిత్రాడ కిషోర్ కుమార్
9866912906

వేకువ సంతకం

రెక్కలదేముంది !?
మనసును శ్రుతి చేసుకున్న స్వరం
పాటై పలకరిస్తే
ఏకంగా ప్రపంచాన్నే చుట్టి వస్తుంది.

చూడ్డానికి ఇసుక రేణువే
అనుకుంటాంగానీ
సమూహమై లేస్తే పిడికిలి భూగోళమై
శత్రువుకు చెమటలు పట్టిస్తుంది.

నిశానిలాంటి నిశీధిలోనయినా
అక్షరమై కన్ను తెరిస్తే
వేకువ తొలి సంతకమవుతుంది.

జీవితపు చివరంచుకు జారిన నిరాశలోనయినా
మనో నిబ్బరం మొగ్గ తొడిగితే
బతుకు కోటి రేకుల సుమమై విరిసి
కొత్త ఆశ గుబాళిస్తుంది.

- పక్కి రవీంద్రనాథ్
9440364486



తెలుసా

వింత అందం...

- పునరుజ్జీవన శకంలో చిన్న పళ్లు వున్న మహిళలను అందగత్తెలుగా భావించేవారు. ఆ తర్వాతి కాలంలో పళ్ల ఆకారాల్లో వివిధ మార్పులు చోటుచేసకున్నాయి.
- ట్యాంగ్ రాజ వంశస్తుల్లో పెద్ద బుగ్గలు వున్న మహిళలని సౌందర్యవతులుగా పరిగణించేవారు.

- విక్టోరియన్ కాలంలో ఎక్కువగా నలుపురంగు దుస్తులని ధరించేవారు. ఈ దుస్తులని అతి తక్కువ శరీరం బైటికి కనబడే విధంగా డిజైన్ చేయబడ్డాయి.
- మహిళలు భారీ అలంకరణలు, మేకప్‌ని వాడడం 18వ శతాబ్దం నుంచి మొదలయ్యింది. దీర్ఘచతురస్రం, స్టార్, వృత్తాకారాల్లో పల్చని రంగు రంగుల వస్త్రాలని ముఖంపై అద్దేవారు. ముఖభాగంలో వివిధ చోట్ల అద్దే ఈ రంగు వస్త్రాలు వారి స్థితిని సూచిస్తాయి.
- జపనీస్ మహిళల వివాహానంతరం వారి పళ్లని నలుపు రంగులోకి మార్చే ఓ ఆచారం అక్కడ కొన్ని వేల సంవత్సరాల పాటు కొనసాగింది.

- అమెరికాలో వలస పాలనలు మొదలైన కాలంలో మహిళల సౌందర్య అలవాట్లలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి.
- రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం నైలాన్ దుస్తుల కొరత కారణంగా మహిళలు సాక్సులు ధరించడానికి బదులుతమ కాలి భాగంలో నల్లని పెయింట్‌ని వేసుకునే వారు.



- గ్రీకులు వారి కనుబొమ్మలు కలిసుండటాన్ని ఇష్టపడేవారు.
- పురాతన చైనీస్ మహిళలు తరచు వారి కనుబొమ్మల ఆకారం, రంగుల్లో మార్పుని కోరుకునేవారు. నలుపు, నీలం, ఆకుపచ్చ రంగులని కనుబొమ్మలకి అద్దడంతోపాటు ముఖతీరుకి అనుగుణంగా కనుబొమ్మల ఆకారంలో మార్పులని ఇష్టపడేవారు. హ్యాంగ్ వంశానికి చెందిన మహిళ ద్వారా మొనతేలిన కనుబొమ్మలు ఎక్కువ ప్రాచుర్యం పొందాయి.

- పైకి వంపుతేలిన మహిళల కనుబొమ్మలు ఒకప్పుడు వారి దు:ఖం వ్యక్తీకరణకి చిహ్నంగా వుండేది.
- మధ్య యుగం పునరుజ్జీవన శకం వరకు మహిళలు కనుబొమ్మల వద్ద జుట్టు లేకుండా వుండేవారు.

- క్రీస్తు పూర్వం 1000 మాయ నాగరికత ప్రాచుర్యం పొందిన కాలంలో శిశువుల తల భాగాన్ని సవరణలు చేసేవారు.
- అందాన్ని రెట్టింపు చేసే శరీర పరిమాణ మార్పులల్లో భాగంగా చైనా మహిళలు పాదాలు కుంచించుకుపోయినట్లు కనబడే పాదరక్షలని ధరించేవారు.

- చైనావారి పొడవాటి గోళ్ల వెనక ఒక సుదీర్ఘ చరిత్రే వుంది. క్వింగ్ వంశస్థుల కాలం నుంచి ఈ పొడవాటి గోళ్ల ఆచారం మొదలయ్యింది. మహిళలు, పురుషులు 20-25 సెం.మీ పొడవున గోళ్లని కలిగుండేవారు. మొదట స్వీయ రక్షణ కోసం పొడవాటి గోళ్లని పెంచినా తర్వాతి కాలంలో పొడవాటి గోళ్లు వారి ఆర్థిక స్థాయిని సూచించేవి. బంగారు గోరుతొడుగులు మహిళల అలంకరణ వస్తువుల్లో చేరిపోయాయి.

కథ

గోవిందా! గోవిందా!! గోవిందా!!



కె. విజయప్రసాద్
9963926610

"ఏవండోయ్! కొంప మునిగింది!" ఆటో దిగి ముందస్తు లోపలికి పోబోయిన దుర్గాంబ కేక పెట్టింది.

సుబ్బారావు ఆటోవాడితో తగువులాడుతు న్నాడు. వాడు ముందు ఒప్పుకున్న దానికంటే పది రూపాయలు ఎక్కువ అడుగుతున్నాడు. ఏమంటే ఇంత లోపలికి ఎవడు వస్తాడు. రోడ్డు ఎక్కేదాకా తనకి బాడుగలు దొరకవని పేచీ పెట్టుకున్నాడు.

"నీకు నా అడ్రసు ముందే చెప్పానుగా, అందుకు ఒప్పుకునేగా నువ్వు వచ్చింది. ఇప్పుడు కిరికిరి పెడతావేంటి, బాడుగ ఒప్పుకునే ముందు ఇవన్నీ తెలియవా?" సుబ్బారావు అతన్ని దులిపేస్తున్నాడు.

"అయ్యా! బీదోళ్లం ఈ ఊరికి కొత్త. నాకు ఈ ఊరు ఆనుపానులు పూర్తిగా తెలియవు. అందుకే అంత తక్కువకు ఒప్పుకున్నా!" బుద్ధి గడ్డితిన్నట్లు మొహం పెట్టాడు ఆటోవాలా.

'నువ్వు అక్రమంగా దోచుకున్నది నిలవదు జాగ్రత్త! పైన దేవుడున్నాడు, ప్రొద్దున్నే నీతో తగువు ఎందుకని ఇస్తున్నా తీసుకో' బుద్ధి గడ్డి తిన్నట్లు మొహం పెట్టాడు ఆటోవాలా.

సుబ్బారావు ఏదో అనబోయాడు. ఈలోగా ఇంకోసారి గావుకేక పెట్టింది దుర్గాంబ.

'గోవిందా! గోవిందా! సర్వం గోయిందా! ఏవండోయ్, తొందరగా తగలడండి! ఎక్కడ చచ్చారు?' సుబ్బారావు సూట్‌కేసులు మోసుకుంటూ లోపలికొచ్చాడు.

'పొద్దున్నే పాచిమొహంతో గోవింద స్మరణ ఏంటే పిచ్చిమొహమా?'

'ఏవండీ! వాడెవడో మనల్ని నిలువుదోపిడీ చేశాడు' దుర్గాంబ గొల్లుమంది.

"ఏంటే, నీ అల్లుడు ఆ అవకాశం ఇంకోడికి ఇస్తాడా?' ఎకసెక్కంగా అన్నాడు.

'మీ కెప్పుడూ హాస్యాలే! ఆ బీరువా చూశారా! నే వచ్చేసరికి బార్లా తెరిచి ఉంది! బట్టలు, కాగితాలు చిందరవందరగా పడేశారు' ఏడ్పు మొహంతో చెప్పింది, బీరువా చూపిస్తూ.

'నీ మొహం మండ! తాళం వేయడం మరచిపోయావా! ఇంట్లోకి పిల్లి దూరి పాడు చేసిందా?' సుబ్బారావు అడిగాడు అర్థంగాక.

పిల్లి కాదండి! గండు పిల్లి! వాడెవడో గజదొంగ ఇంట్లోకి దూరినట్లున్నాడు. మొత్తం నా పట్టుచీరలు, నగలు, నగదు అంతా పట్టుకుపోయాడు'. గొల్లుమంది దుర్గాంబ నోటికి కొంగు అడ్డం పెట్టుకుని.

'అదేంటే! వేసిన తాళం వేసినట్లే వుంది కదా బయట' సుబ్బారావు ఖంగుతిని అడిగాడు. అతను ట్యూబ్‌లైటు. 'ఆ తాళం అలానే వుంది కాని, గడియను రంపంతో కోసివేశాడురా దేవుడోయ్!" అంటూ కూలబడి పోయింది దుర్గాంబ.

సుబ్బారావు బీరువా దగ్గరకి వచ్చి చూశాడు. మారుతాళాలతో తెరిచినట్లున్నాడు. పట్టుచీరలు మాయం! దుర్గాంబ నగలు కూడా లేవు! రహస్య అరలో నగదు ఉందేమోనని చూశాడు. అదీ అదృశ్యమైపోయింది.

'ఓరి దేవుడో! ఈ పెళ్లి కాదు కాని మా కొంప మునిగిపోయింది. రాత్రికి రావలసిన వాళ్లం ఆ బస్సు ఫెయిల్ కావడం ఏమిటి, వచ్చేసరికి తెల్లారడమేమిటి, మా బ్రతుకులు తెల్లారడ మేమిటి?!' అంటూ శోకాలు పెట్టింది దుర్గాంబ.

ఏడుపు, కేకలు విని ఇరుగు పొరుగు చేరారు.

'ఎంత పోయిందేమిటి? ఎలా పోయిందేమిటి? మీరెక్కడికెళ్లారు? ఎప్పుడు పోయిందేమిటి?' అంటూ ప్రశ్నల వర్షం కొందరి నుండి వచ్చింది. అంతా గందరగోళంగా తయారయింది. తలా ఒక మాట అంటున్నారు. ఆ ఊరిలో పెద్ద మనిషిగా ఫీలయిపోతూండే వామనరావు వచ్చి మందలించాడు. 'సుబ్బారావు ఇలా ఏడుస్తూ కూర్చుంటే ఎలా! ముందు పోలీసులకు ఫిర్యాదు చెయ్యి!'.

'పోలీసులొచ్చి ఏంజేస్తారు?" వెర్రి ప్రశ్న సుబ్బారావుది.

'ఏం చేసినా అది పోలీసులు చేయాల్సిందేగా! నువ్వు నేను చేయలేము. ఇలా గోళ్లు గిల్లుకుంటూ కూర్చుంటే పోయిన సొమ్ము రాదుగా!' అంటూ వామనరావు సెల్లు తీసుకుని పోలీసులకు కంప్లెయింటు ఇచ్చాడు బాధ్యతగల పౌరుడిగా.

'పోలీసులొచ్చి ఏం చెయ్యగలరు అన్నయ్యగారు! నా పట్టుచీరలు తీసుకురాగలరా! నా నగలు నాకు తెచ్చివ్వగలరా? అవి మా పుట్టింటి వాళ్లు నా పెళ్లికి పెట్టినవి. అవి చూస్తు వుంటే మా అమ్మనాన్నలే గుర్తుకువస్తారు!' దుర్గాంబ మళ్లీ శోకాలు మొదలెట్టింది.

'ఊరుకోండి పిన్నిగారు! పోలీసులకు తెలియని దొంగలు ఎవరుంటారు? చేతివాటం పట్టి మీ ఇంట్లో దొంగతనం చేసింది ఎవరో ఇట్టే చెప్పేస్తారు.'

పక్కింటి పార్వతి చెప్పింది.

'వామనరావు గారూ! నేను పోగొట్టుకున్న క్యాష్‌వెనక్కి తెచ్చిస్తారా! ఒకటా రెండా పదిలక్షలు పోయింది!' సుబ్బారావు గుండెలు బాదుకుంటూ చెప్పాడు.

'ఊరుకో! కనీసం దానిలో సగమన్నా సర్దుబాటుచేస్తారులే!' చెప్పాడు వామనరావు.

ఇంతలో పోలీసు జీపువచ్చి ఆగింది. నలుగురు పోలీసులు, యస్సై దిగారు. ఇంటి నాలుగువైపులా పరిశోధించారు.

"ఇంతకీ దొంగతనం జరిగినప్పుడు మీరెక్కడికి వెళ్లారు?" యస్సై శ్రీశైలం అడిగాడు.

'మా అల్లుడింట్లో ఫంక్షను జరిగితే హైదరాబాదుకు వెళ్లాము.' చెప్పాడు సుబ్బారావు.

"ఊరికి వెళుతూ ఇంటో ఇన్ని నగలు క్యాష్ పెట్టుకు వెళతారా!"

'లేదు సార్! తెల్లవారుజామున వెళ్లాం, రాత్రికల్లా వస్తామనుకున్నాము. మధ్యలో బస్సు చెడిపోయి, వేరే బస్సులు దొరక్క నానా అవస్థలుపడి వచ్చేసరికి తెల్లారిపోయింది.'చెప్పాడు సుబ్బారావు.

"ఇంతకీ ఏమేమి పోయాయి? ఎంత పోయింది?" యస్సై శ్రీశైలం అడిగాడు.

సుబ్బారావు దుర్గాంబ వంక చూశాడు చెప్పమని. ఇందాక వామనరావు సగమన్నా వెనక్కి తెచ్చిస్తారులే అని చెప్పిన మాటలు ఇద్దరికీ బాగా గుర్తున్నాయి. అందుకని సుబ్బారావు సైగను ఆమె అర్థం చేసుకుని చెప్పింది ఏడ్చుకుంటూ. 'నావి వందతులాల నగలు పోయాయండి. పట్టుచీరలైతే పాతిక దాకా పోయాయి వాటి ఖరీదు ఎంత లేదన్నా ఐదు లక్షలుంటుంది. ఇంక నగదు అయితే మా వారికి తెలుసు' అని ఆగింది. ఎంత చెబితే బాగుంటుందో తెలియక, ఇప్పటికే రెట్టింపు చేసి చెప్పింది నష్టాన్ని.

'ఓ ఇరవై లక్షలు పోయిందండి!' సుబ్బారావు ఏడుస్తూ చెప్పాడు.

'ఏంటి? అంత క్యాష్ ఇంట్లో పెట్టుకున్నావా?!' ఆశ్చర్యంగా అడిగాడు.

'మరేనండి బ్యాంకులో వేద్దామనుకుంటే బ్యాంకుకు వరుసగా మూడు రోజులు సెలవులొచ్చాయి. ఈ రోజు వేద్దామనుకున్నా, అనుకోకుండా మొన్న మా అల్లుడుగారు ఫంక్షనుకు రమ్మని పిల్చారు. పొద్దున పోయి రాత్రికి వద్దాముగదాని వెళ్లాము. ఆలస్యమైపోయింది' చెప్పాడు.

'ఇంతకీ నువ్వు ఏం వ్యాపారం చేస్తుంటావు?' శ్రీశైలం ప్రశ్న.

'నాకు చాలా ఉన్నాయండి. లారీల వ్యాపారం వుంది. ఇన్సూరెన్సు ఏజెన్సీ వుంది. కొంచెంద వడ్డీ వ్యాపారం కూడా ఉంది.' అంటూ చెప్పుకొచ్చాడు. 'నేను జీవితంలో స్వయంకృషితో పైకి వచ్చిన వాడిని.'

యస్సై పోలీసులు స్టేట్‌మెంట్లు రికార్డు చేసుకుని వెళ్లిపోయారు అవసరమొచ్చినప్పుడు రావాలని చెప్పి. తాము చెప్పిన దానిలో సగం వెనక్కిప్పించినా చాలులే అనుకున్నారు దంపతులు.

మరునాడు పేపర్లలో సుబ్బారావు ఇంట్లో దొంగతనం గురించి అన్ని పేపర్లు రకరకాల శీర్షికలు పెట్టి రాశాయి. సిటీకేబులు కూడా ప్రసారం చేసింది న్యూస్‌ను. పేట్రేగిపోతున్న దొంగతనాలు, నిద్రపోతున్న పోలీసు నిఘా, పౌరులకు కరువైన భద్రత, పట్టణంలో నడిబొడ్డున దొంగతనం వగైరా శీర్షికలతో కథనాలు వెలువడ్డాయి. దుర్గాంబ, సుబ్బారావు ఫోటోలతో పాటు, అతని ఇంటి ఫోటో, తెరిచివున్న బీరువా ఫోటోలు కూడా ప్రచురించారు.

మరునాడు వచ్చిన వామనరావును అభినందించాడు సుబ్బారావు.

'చూశారా! మీరుజోక్యం చేసుకున్నారని అన్ని పత్రికలు ప్రముఖంగా ఈ ఇంటి దొంగతనాన్ని ప్రచురించాయి'. అతని పొగడ్తలకు వామనరావు మీసాలు సవరించుకుని తృప్తిగా వెళ్లిపోయాడు.

కాసేపటికి ఓ కారువచ్చి వారి ఇంటి ముందు ఆగింది. దానిలోంచి స్థానిక పార్టీ పెద్ద ఆయన గన్‌మెన్‌లు, సెక్రటరీ దిగారు.

చక్రవర్తిని చూడగానే సుబ్బారావు దండాలు పెడుతూ ఎదురేగి వెళ్లి లోనికి ఆహ్వానించాడు. గిట్టనివాళ్లు చక్రవర్తి మీద ఫ్యాక్షనిస్టుముద్ర, క్రిమినలు ముద్ర, అవినీతి చక్రవర్తి ముద్ర దాదాగిరి ముద్రలు లాంటివి వేశారు. కాని అతను ఎప్పుడూ నవ్వులు చిందిస్తూ, హుందాగా, పొలైట్‌గా వుంటాడు. లోకులు కాకులు కదా అనుకున్నాడు సుబ్బారావు.

ఉచిత రీతిన మర్యాదలు చేశాడు ఆయనకి భయభక్తులతో.

'సుబ్బారావు! పేపరులో నీ గురించి చదివానయ్యా! నా నియోజకవర్గంలో ఇలా దొంగతనం జరగడం నాకస్సలు బాగోలేదు. నీ డబ్బులు, నగలు అన్నీ వెనక్కి ఇప్పిస్తాలేవయ్యా పోలీసులతో చెప్పి.' 'దేవుడిలాగా వచ్చారు!' ఇంకోసారి దండాలు పెట్టాడు.

'కాకపోతే సుబ్బారావు, ఒక వారం రోజుల్లో మా పార్టీ మీటింగు జరగబోతున్నది. సియంగారు వస్తారు, ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నాము. నీలాంటి వాళ్లు తలా ఒక చెయ్యి వేస్తే బాగుంటుంది.' స్థానిక పార్టీ పెద్ద చక్రవర్తి చెప్పాడు.

'దానికేముంది సార్! ఆ సభ ఏర్పాట్లలో నేను కూడా సహాయం చేస్తాను. రిసెప్షను కమిటీలో వుండి అందరిని ఆహ్వానిస్తాను' చెప్పాడు సుబ్బారావు సంతోషంగా తనకంతటి అవకాశం ఇస్తున్నందుకు.

'అది అటుంచు ముందు కొంచెం క్యాష్ కొట్టించు.' చిరునవ్వుతో చెప్పాడు చక్రవర్తి.

'డొనేషన్?' తడారిపోతున్న గొంతుతో అడిగాడు సుబ్బారావు.

'ఆ! అదే పార్టీ ఫండు అనుకో! నీ స్థాయికి తగ్గట్టుగా ఇస్తే అవసరమైనప్పుడు నీకు సహాయం చేస్తాము.'

'నిజమే కాని సార్ ఇప్పటికే నిలువుదోపిడీ అయి ఏడుస్తున్నాను, నా దగ్గర ఓ అయిదువేలు వుంది. సంతోషంగా ఇస్తాను సార్!' అంటూ జేబులోంచి ఐదువేలు తీసాడు.

చక్రవర్తికి కోపం వచ్చింది. తీవ్రంగా చూశాడు 'ఏంటి ముష్టా'?

'కాదండి అన్నయ్యగారు పార్టీ ఫండుకు!' దుర్గాంబ చెప్పింది అతి వినయంగా.

'మామూలుగా అయితే కనీసం మిమ్మల్ని అయిదు లక్షలు అడిగి ఉండవచ్చు. కాని ఇబ్బందుల్లో వున్నారని మీకు కన్సెషను ఇస్తున్నాను ఫిఫ్టీ పర్సెంట్!' చెప్పాడు ఉదారంగా చక్రవర్తి.

'అంటే రెండున్నర లక్షలు ఇవ్వండి.'సెక్రటరీ చెప్పాడు.

'సార్, పదివేలు ఇస్తాను. నా దగ్గర అంతకంటే లేవు.' సుబ్బారావు ఆముదం తాగిన మొహం పెట్టాడు. 'పర్లేదు ఇప్పుడొక లక్ష ఇవ్వు. నాలుగు రోజులాగి మిగతాది ఇద్దువుగాని' చక్రవర్తి చెప్పాడు దయతలచినట్టు. సుబ్బారావు దుర్గాంబలు తెల్లమొహాలేశారు.

'ఆలోచించుకోండి, పోలీసులు నుంచి మీ పోయిన నగదు, నగలు గట్రా వెనక్కిప్పించాలిగా,' సెక్రటరీ చెప్పాడు వాళ్లని పక్కకు తీసుకుపోయి.

చివరికి సుబ్బారావు లక్ష రూపాయలకు ఒప్పుకున్నాడు. ముందుగా జేబులోంచి పదివేలు తీసిచ్చి దండం పెట్టాడు. మిగతాది తరువాత తెచ్చి ఇస్తానన్నాడు. చక్రవర్తి అసంతృప్తిగా అవి అందుకుని వెళ్లిపోయాడు తన పరివారంతో.

మూడు రోజులయింది కంటినిండా కునుకు పట్టి వారికి. నాలుగో రోజు తెల్లారుజామున దబదబ తలుపులు బాదుతూ ఉంటే లేచి కూర్చుంది దుర్గాంబ! ఇంత పొద్దున్నే ఏ చుట్టాలొచ్చి ఉంటారని ఆలోచిస్తూ తలుపు తీసింది సగం.

ఎదురుగా డాబుసరిగా నలుగురు నిలబడి వున్నారు.

'ఎవరు కావాలండి?' అడిగింది తలుపు సగం మూసిపెట్టి..

'సుబ్బారావు ఇల్లు ఇదేకదా?' ఒకతను అడిగాడు.

'ఏం మీకు ఆయన తెలుసా?' అడిగింది.

'ఆ! కాని మేము ఆయనకు తెలియదు, ఆయన మటుకు మాకు తెలుసు!' అతను చెప్పాడు నవ్వుతూ. ఇదేమి తిరకాసు అనుకుంటూ లోపలికి కేకపెట్టింది. ఈ గోలకు సుబ్బారావు కళ్లు నులుముకుంటూ బయటికి వచ్చాడు.

'నమస్కారం సార్! మిమ్మల్ని గుర్తుపట్టలేకపోతున్నాను. ఎప్పుడు చూశానో గుర్తుకు రావడం లేదు' చెప్పాడు సుబ్బారావు నొచ్చుకుంటూ.

'మమ్మల్ని గుర్తు పట్టలేవులే, మేము ఆదాయపు పన్ను శాఖ అధికారులం. మీ ఇల్లు సోదా చేయాలి!' అంటూ లోనికి జొరబడ్డారు నలుగురూ.

'ఏమిటి ఈ దౌర్జన్యం? పోలీసు కంప్లెయింట్ ఇస్తా'! దుర్గాంబ కోపంగా అరిచింది.

'నీ మొహం! ఊరుకో! వాళ్లూ పోలీసుల్లాంటోళ్లే!' కసిరాడు సుబ్బారావు భయపడుతూ, లోనికి నడుస్తూ.

'సార్! ఇంతకి తమరు మా ఇంటికి ఎందుకు వచ్చారో! నాలుగురోజుల క్రిందటే దొంగలు పడి మా ఇల్లు దోచుకెళ్లారు!' చెప్పాడు చేతులు నులుముకుంటూ.

'ఆ! పేపర్లో చూశాము. మీ ఇంట్లో దొంగతనం జరిగినందుకు మేమ ప్రగాఢ సానుభూతి చూపిస్తున్నాము. కాని మా డ్యూటీ చేయాలి కాబట్టిరాక తప్పలేదు.' చెప్పాడు ఒక పెద్దాయన.

'సార్,! నేను ప్రతి సంవత్సరం ఐటీ రిటర్నులు దాఖలు చేస్తూనే వున్నాను.' చెప్పాడు సుబ్బారావు వినయంగా.

'ఆ! ఆ! చూశాము! ప్రతి సంవత్సరం లారీల వ్యాపా రంలో నష్టాలు వస్తున్నట్లు బాగానే చూపించావు. ఏదీ బీరువా తాళాలు ఇవ్వండి'.



దబాయిస్తూ అడిగాడు పెద్దాయన.

'బీరువాల్లో

ఏం మిగిలాయి సార్! అన్నీ దోచుకున్నారు.' ఏడుపు గొంతుతో అన్నాడు.

'షటప్! మేము అడిగినవి ఇవ్వకపోతే అరెస్టు చేయిస్తాము". అంటూ బలవంతాన బీరువా తాళాలు తీసుకున్నారు. దుర్గాంబను, సుబ్బారావును ఓ మూల కూర్చోబెట్టారు.

వచ్చిన నలుగురు అధికారులు ఇళ్లంతా క్షుణ్ణంగా శోధన చేశారు. గుట్టలు గుట్టలుగా బట్టలు, కాగితాలు పడవేశారు. ఆఖరకి వంటిల్లు కూడా వదలలేదు. వెండి కంచాలు, గ్లాసులు కూడా తీసుకున్నారు. వేరే చోట వున్న పట్టుబట్టలు, చీరలు, సుబ్బారావు సూటులు ఓ మూట గట్టారు. అన్నింటికంటే ముఖ్యం వ్యాపార లావదేవీల డాక్యుమెంట్లు, ఇళ్లస్థలాల పట్టాలు, వడ్డీకి డబ్బులిచ్చినందుకు రాయించుకున్న ప్రామిసరీ నోట్లు అన్నీసీజు చేశారు. నిశ్చేష్టులై చూస్తు ఉండిపోయారు దంపతులు.

సాయంత్రానికి లెక్కలు తేల్చారు ఆదాయపుపన్ను అధికారులు.

"సుబ్బారావు, నిన్ను అరెస్టు చేయిస్తున్నాము" చెప్పాడు పెద్దాయన.

"అదేం సార్! నేనేం తప్పు చేశాను?" బిత్తరపోయి అడిగాడు సుబ్బారావు.

"సార్! మా ఆయన చాలా పెద్దమనిషి! చీమకు కూడా అపకారం తలపెట్టడు. దయచేసి ఆయనని వదిలి పెట్టండి" దుర్గాంబ చెప్పింది చేతులు జోడించి.

" మీ ఆయన ఆదాయాన్ని మించి ఆస్తులు కూడ బెట్టాడు. " ఆఫీసరు చెప్పాడు.

"అయ్యో! అయ్యో! అదంతా ఆయన స్వార్జితం! అక్రమ సంపాదన కాదు" దుర్గాంబ మొత్తుకుంది. "రాత్రింబగళ్లు కష్టపడి సంపాదించాడు. అయినా మా స్వార్జితం పైన పన్నులు ఎందుకు కట్టాలి?"

"సారీ! మేము సీజు చేసిన ఆస్తుల విలువే కోట్లలో వుంది. ఇది గాక మీరు దొంగలు పడి దోచుకుపోయినవి అని చెప్పిన వాటి విలువ లెక్కిస్తే మీ వారి ఆదాయానికి ఆస్తులకు సంబంధం లేదు. సుబ్బారావు పద!" సుబ్బారావును భుజం పట్టుకుని ముందుకు తోశాడు, ఒక అధికారి.

అంతకుముందు అటు అనుకోకుండావచ్చి ఓ రెండు గంటలూ చోద్యం చూస్తున్న వామనరావు ముందుకొచ్చి వారించాడు, 'ఏమిటి దౌర్జన్యం! అసలే దొంగలు దోపిడీ చేసి ఏడిపిస్తూ ఉంటే, వున్నది కాస్త పట్టుకుపోయి మీరితన్ని ఇంకా ఏడిపిస్తున్నారు. పైగా అరెస్టు చేస్తానంటారేమిటి? మా లాయరు వస్తున్నాడు ఉండండి.' 'అన్నయ్యగారు మన స్థానిక పార్టీ పెద్ద చక్రవర్తి గారికి ఫోన్ చేసి చెప్పండి. మా ఫోనులన్నీ వీళ్లు లాక్కున్నారు' దుర్గాంబ ఏడుస్తూ అడిగింది వామనరావును.

'చక్రవర్తికి ఫోన్ చేస్తావా? హహహ! పకపక నవ్వాడు ఓ అధికారి ఆమె అమాయకత్వానికి

'ఏం ఎందుకలా నవ్వుతున్నారు? మా మొహాన కోతులు ఆడుతున్నాయా? చక్రవర్తి అన్నయ్యగారు వస్తే మీ సంగతి చూస్తారు' దుర్గాంబ కోపంగా చెప్పింది.

'మీ అమాయకత్వానికి జాలేస్తోంది. వామనరావు గారు, మీరు జోక్యం చేసుకోకండి, మీ పరువు పోతుంది.' ఇంకో అధికారి అన్నాడు అతనితో.

'ఏం సార్! పార్టీ ఫండుకు డబ్బులు ఇస్తానని ప్రామిస్ చేశాడు. ఆయన ఆ మాత్రం ఆదుకోడా?' వామనరావు అడిగాడు అధికారులను చిన్నగా, సెల్ తీసుకుని చక్రవర్తి నంబరు డయల్ చేస్తూ.

'ఏమో! మాకు ఉప్పందించింది ఎవరనుకున్నారు?' నవ్వాడు పెద్దాయన.

వామనరావు సెల్‌కట్ చేశాడు అర్థంచేసుకుని. సుబ్బారావు మొహం వాడిపోయింది. వెంటనే 'గోవిందా!' అంటూ అరుస్తూ కిందపడి పోయాడు గిలగిల కొట్టుకుంటూ. గాబరాపడుతూ దుర్గాంబకు కన్ను గీటాడు.

'చూస్తారేం! ఎవరైనా 108కి ఫోను చేయండి! మా ఆయనకు స్ట్రోకు వచ్చింది" దుర్గాంబ పులిలా గర్జించింది. ఆదాయపు పన్ను అధికారులు ఆయన్ను ఆసుపత్రికి పంపించి లెక్కల్లో మునిగారు.

✦

మార్గదర్శం

సృజన యాత్ర

పట్టణాల్లో లక్షల్లో జీతాలు పొందే విద్యావేత్తలు, విధాన నిర్ణేతలు, వ్యవస్థాపకుల నుంచి పల్లెల్లో వరినాట్లు వేసే రైతులు ఇలా సమాజాన్ని పురోగమనంవైపు నడిపించడంలో ఒక్కొక్కరిదీ ఒక్కో ఆలోచన. ఒక్కొక్కరిది ఒక్కో సిద్ధాతం. ఒక్కో మార్గం. అయితే వీరందరిలో ఒక్కటిగా వుండేది సృజన మాత్రమే. వాటికి పట్టణాలు పల్లెలనే తేడాలేదు. మిట్టీ కూల్ ఫ్రిజ్, బైస్కిల్ వాషింగ్‌మిషిన్, పత్తితీసే మిషన్లు ఇలాంటి సృజనలన్నీ మన గ్రామాల్లో రూపుదిద్దుకున్నవే. తక్కువ ఖర్చులో కనుగొన్న ఈ వస్తువులన్నిటినీ శోధ్ యాత్ర ద్వారా తెలుసుకోవడంతోపాటు వాటిని ఈ ప్రపంచానికి తెలిసేలా కృషిచేస్తున్నాడు అనిల్ గుప్త. ఎన్ ఐఎఫ్ ఎగ్జెక్యూటివ్ వైస్ ఛాన్సలర్, వరల్డ్ అకాడమీ ఆఫ్ ఆర్ట్ అండ్ సైన్స్ సభ్యుడు. 2004లో పద్మశ్రీ అవార్డు అందుకొన్న ఈ ఐఐఎమ్ ప్రొఫెసర్ అందిస్తున్న సేవల గురించి మీరూ తెలుసుకోండి.



భారత దేశంలో లక్షలాది మంది యువత గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారే...అయితే వారిలో చాలా మంది బొగ్గుగనుల తవ్వకాలు, మైనింగ్ వృత్తుల్లో కొనసాగాల్సి వస్తోంది. మరో పక్క శిల్పులు, కళాకారులు, గీత రచయితలు, హస్తకళలు చేతివృత్తుల కళాకారులు మృత్తికా శాస్త్ర నిపుణులు ఇలా ఎంతో మందిలో నిక్షిప్తమైవున్న విజ్ఞానం మరుగున పడుతోంది. అందుకు కారణం వారికి సరైన వృత్తినైపుణ్యాలు లేకపోవడమనేది విద్యావేత్తల వాదన. అయితే వారి నైపుణ్యాన్ని మెరుగుపరచక పోవడం మన వ్యవస్థవైఫల్యం అనేది వాస్తవం. మన దేశంలోని పల్లెల్లో ఎన్నో కొత్త సృజనలు జరుగుతున్నాయి. అయినా అవి బైటి ప్రపంచానికి తెలీకుండాపోడానికి సరైన గుర్తింపు ప్రచారం లేకపోవడమే కారణం. గ్రామీణ ప్రజల్లో వృత్తి నైపుణ్యాలని పెంపొందించడంతోపాటు అక్కడ చోటుచేసుకుంటున్న చిన్న చిన్న నైపుణ్యాలని వెలికి తీస్తోంది హనీబీ సంస్థ. ఓ ఎన్‌జివో సంస్థగా రూపుదిద్దుకున్న హనీబీ నెట్‌వర్క్. గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచస్థాయి, ప్రామాణికతగల న్యాయపరమైన సమాచార సంస్థగా వ్యవహరిస్తోంది.

ఇప్పటి దాకా మన దేశంలో చోటుచేసుకున్న టెక్నాలజీకి సంబంధించిన అనేక సృజనలు వాణిజ్య పరమైనమే. 720 మంది సృజన కారులు తమ ఆవిష్కరణలపై పేటెంట్ హక్కులని పొందేందుకు ముందుకొచ్చారంటే భారత్‌లో కొత్త ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయనడంలో ఎలాంటి సందేహంలేదంటారు అనిల్ గుప్త. సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ ఫర్ అగ్రికల్చర్ (ఐఐఎమ్) ప్రొఫెసర్‌గా పనిచేసున్నారు అనిల్. జాతీయ ఇన్నో వేషన్ ఫౌండేషన్ ఎక్స్‌క్లూజివ్ వైస్‌ఛాన్సలర్, వరల్డ్ అకాడెమి ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఫెలో మెంబర్‌గా కొనసాగుతున్నారు. మేనేజ్‌మెంట్ విద్యలో భారతీయ అత్యుత్తమ పద్మశ్రీ అవార్డుని అందుకున్నారు అనిల్. కొత్త ఆవిష్కరణలన్నీ కేవలం నగరాల్లోనే జనిస్తాయనుకోవడం మన పొరపాటు. మెట్లని ఎక్కేయగల వీల్‌చైర్‌లు, పెద్ద పెద్ద చెట్లని ఎక్కే సాధనాలు, మాటలని అక్షరరూపంలోకి మార్చగల పరికరాల లాంటి సృజనలన్నీ గ్రామాల్లో పుట్టినవే. రాజ్‌కోట్ నిచ్చిమండలంలోని ఒక మారు మూల గ్రామం. మిట్టీ కూల్ అనే ఒక గృహోపకరణం ఇక్కడ రూపుదిద్దుకున్నదే. చిన్నత నంచి మట్టి పాత్రలని చేయడంలో ఆరితేరిన ఎమ్ ఆర్ ప్రజాపతి సృజనే ఇది. సెంటర్ ఫర్ ఇండియా అండ్ గ్లోబల్ బిజినెస్ సంస్థతోపాటు యూనివర్సిటీ ఆఫ్ కేమ్‌బ్రిడ్జ్ 2009లో ఈ నమూనాని ప్రశంసించాయి. గృహోపకరణాల తయారీలో అంతర్జాతీయంగా పేరుగడించిన జర్మన్ కంపెనీ బోష్ సైతం ఈ నమూనాపై ఆసక్తి కనబరిచిందంటే ప్రజాపతి ఆవిష్కరణ ఎంతగొప్పదో అర్థంచేసుకోవచ్చు. ఇలా ఎన్నో సృజనలు గ్రామీణ ప్రజల ద్వారా ఊపిరి పోసుకుంటున్నా ఆర్థిక వెనుకబాటు కారణంగా అవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంలేదు. అలాంటి నైపుణ్యాలు మరుగున పడకుండా వుండేందుకు పాతికేళ్ల క్రితమే అనిల్ హనీబీ నెట్‌వర్క్ ప్రారంభించారు. పూర్తి స్థాయిలో ఆ ఆవిష్కరణలన్నిటినీ వెలికి తీయడంతోపాటు వాటికి తగిన ఆర్థిక సాయాన్ని అందిస్తుంది ఈ సంస్థ. శోధ్ యాత్ర పేరుతో ప్రతి సంవత్సరం వేసవి, చలికాలాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆరు వేల కి.మీ. పర్యటిస్తూ కొత్త ఆవిష్కరణలని వెలికి తీసి వాటిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నారు అనిల్. శ్రిష్టి, ఎన్‌ఐఎస్, ప్రయాస్ ఎన్‌ఐఎఫ్ ఉప సంస్థలు. ప్రయాస్ ద్వారా పేద విద్యార్థులకు చదువునందిస్తున్నారు. ఐఐఎమ్-ఎ విద్యార్థులే వీరికి పాఠ్యాంశాలను బోధిస్తారు. మన దేశంతో పాటు యు.కె, యు.ఎస్, చైనాలో అనిల్ శోధ్ యాత్ర కొనసాగుతోంది. టెడెక్స్ స్పీకర్‌గా కొనసాగుతూ ప్రపంచస్థాయిలో చోటుచేసుకునే ఆవిష్కరణలు, సమస్యలకు సంబంధించిన అంశాలపై ముఖ్య సలహాదారుగా ఓ ప్రముఖ మ్యాగ్జైన్‌లో కొనసాగుతున్నారు. తన సేవలకు గాను ఐఐఎమ్ ఉత్తమ పరిశోధక పురస్కారంతోపాటు హ్యూమనిస్టిక్ మేనేజ్ మెంట్ నెట్‌వర్క్ ద్వారా లైఫ్‌టైమ్ అచీవ్ మెంట్ అవార్డును అందుకొన్నారు అనిల్. ప్రపంచవ్యాప్తంగా ఐదవ అతి ప్రభావిత సోషల్ పర్సన్‌గా గుర్తింపుతెచ్చుకున్న అనిల్ మానవ మేథో సంపత్తిని వెలికితీయడంలో తన వంతు కృషిని అందిస్తున్నాడు.

నెత్తుటి జెండాలు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఆరుద శాబ్దాలు దాటినా, కుల విద్వేషాగ్ని రావణ కాష్టంలా రగులుతూనే వుంది కంచికచర్ల నుంచి భైర్లాంజి వరకు దళితులపై దమన కాండ కొనసాగుతూనే వుంది. చుండూరు, కారంచేడు, లక్ష్మింపేటల్లో జరిగిన ఉదంతాలు మానవత్వానికే మచ్చలుగా మిగిలిపోయాయి. కాలం పేరిట చేసిన హత్యలు దళితుల మనసులపై మానని గాయాలు చేశాయి. లక్ష్మింపేట సంఘటన జరిగి ఐదేళ్ళైనా ఆనాటి నెత్తుటి మరకల తడి ఆరలేదు. ఆ ఉదంతం తనలో చేసిన గాయాలను తడుముకుంటూ నేల పూరి రత్నాజీ గారి కవితాస్పందనే 'నెత్తుటి మరకలు' దీర్ఘ కవిత. 'భారతదేశం నా మాతృ భూమని ఇంకా ప్రతిజ్ఞచేయిస్తున్నాం... భారతీయులంతా నా సహోదరులనే నమ్మడం ఎంత మూఢతనం' అని అంటూ ఈ దేశం ముఖ ద్వారం శంబూకుని వేటాడిన కత్తులబోను అని ఈ దీర్ఘకవితను ప్రారంభిస్తారు. 'మా రక్త వర్ణ పేజీలో తడిసిన మరో కొత్త కాగితం పేరు లక్ష్మింపేట' అని ఆనాడు తపస్సు చేసుకుంటున్న శంబూకుని సంహరించిన కాలం నుంచి నేటి ఆధునిక కాలం వరకు అవిచ్ఛిన్నంగా సాగుతున్న దళితుల మారణకాండను బొమ్మ కట్టిస్తారు కవి. ప్రభుత్వ మిగులు భూముల్లో సాగుచేసుకుంటా మని అడిగిన దళితుల్ని 'కూలిపని చేసికొనే వాళ్ళకు భూములెందుకురా' అని ఆగ్రహించిన ఐదుగురు దళితుల్ని చంపిన వృత్తాంతమే లక్ష్మింపేట ఉదంతం. భూ స్వాములకు భూములున్నా తాము సొంతంగా వ్యవసాయం

పుస్తకం పేరు: నెత్తుటి మరకలు
రచయిత:నేలపూరి రత్నాజీ
పేజీలు:44, **వెల:**40/-
ప్రతులకు: నేలపూరి రత్నాజీ చాగల్లు పోస్టు, పశ్చిమగోదావరి జిల్లా
సెల్: 9440328432

చెయ్యరు. కూలీల్నిపెట్టి చేయిస్తారు. ఆ కూలీల్లో ఎక్కువమంది దళితులే. పొలందున్నే దళితులకు భూములుండవు. ఇదీ విషాదం. దళితులకు భూమితో అనుబంధం ఇప్పటిది కాదు 'మా బువ్వ సమస్యే భూమిసమస్య...మాచేతులతో కలగుమ్మిన భూమి మాకాళ్లకింద పచ్చగా మొలకెత్తిన భూమి నిత్యం మేము పొర్లాడిన భూమి' అని మున్నూరు చుట్టూ తాను తిరగాల్సిన భూమి మీ షోకేసులో గ్లోబు ఎలా అయ్యిందో అని ఆగ్రహజ్వాలడౌతారు. డబ్బులున్న వాడు భూస్వామి, లేని వాడుకూలీగా మారే వాస్తవాన్ని వివరిస్తారు. సూదిమొన భూమి కోసమే యుద్ధాలు మారే వాస్తవాన్ని వివరిస్తారు. సూది మొన భూమి కోసమే, యుద్ధాలు జరిగాయి. భూమంటే రాజ్యాధికారం రాజ్యాధికారమే సకల సంపదలకు పళ్లెం అంటూ అందుకే మా కోసం ఓ భూ భాగం తెగేసి ఇవ్వాలి. మాకొక దేశం కావాలి అంటూ తమను అవమానించే దేశం కాకుండా తాము అధికారం చేసే తమ ఆత్మగౌరవానికి విలువనిచ్చే దేశం కావాలి అంటూ దళితుల లక్ష్యాన్ని గురించి చెప్తారు. మాకు వున్నదల్లా ఒక్కటే ఆత్మగౌరవం. మేం కోరేది ఇదే! అని అంటారు. మాలలు తక్కువ వారు కాదని వారిని గురించి 'అలనాడు పలనాడు రాజనీతిజ్ఞుడు మావాడు కన్నమనీయ అద్వైత శంకరుని గర్వమణచినా ఆచార్య మా చండాలుడు, బుద్ధా సత్తియ్య ఆటకటితే హాయిగా వుండేది. వంద చార్లీ చాప్లీన్‌లైనా దిగదుడుపే వాడి వేషం ముందు అని అంటూ నూటికి నూరు శాతం మా మాలవాడ పని కళానైపుణ్యాల సప్తవర్ణ వేడుక విశ్వవేదిక అని మాలల ప్రతిభకుఅంటగడతారు. అగ్ర కులాల వాళ్లకు నోరుతెరిచే అధికారం లేనోళ్లు పాఠాలు చెప్పే పంతుళ్లుగా వర్ణలిపిని చితక్కొడుతున్నారని, నిమ్నకులాల వాళ్లంటే అక్కసు అని తెలుపుతారు. వాళ్లు అహంకారంతో మా పేట చంద్రహారాన్ని తెంపేసారు. నా వీధి నక్షత్రాల్ని కాల్చేశారు. అని అగ్రకులాల దాడిని ఖండిస్తారు. ఈ దాడిని సహించ కుండా మాలలు ఎదురు తిరగాలని గోనెసంచుల్లో ఉరేసిన మొండాలు ఊరి మధ్య పొగరు జెండాలై ఎగురుతాయి అని మెతుకు హక్కు బతుకు హక్కు భూమి హక్కు వాక్కుగా జాతీయగీతాన్ని జాతిగేయం చేసిపాడతాయి. నల్లానల్లని పాదాలకునేలను మువ్వగాకట్టి విశ్వైక నాట్యమాడతాయి! అని ఆశావహంగా ఈ కావ్యాన్ని ముగిస్తారు కవి. భూమిపై హక్కు దళితులకు వస్తుందని ఆశిస్తారు ఈ దీర్ఘ కవిత దళితులపై దాడిని ఖండించడమనే లక్ష్యంతో రాయబడింది. ఈ కవితలో అంతస్సూత్రంగా దళితుల ఆత్మాభిమానం రేకు విప్పి పల్లవిస్తుంది నినాదప్రాయ వాక్యాలు లేవు. పక్కకుంటుబడకుండా మొదటి నుంచి చివరి వరకు ప్రవాహంలా సాగుతుంది రచన. దళితుని ఆత్మగౌరవాన్ని అణువణువులో ఎగరేసిన ఎర్రని నెత్తుటి జెండాలు ఈ అక్షరాలు.

-మందరపు హైమవతి

శీర్షికలు



పుస్తకతం పేరు: ఆంధ్రబాల ద్విశతక పద్యమాల
రచయిత: పెద్దింటి శశిధరవర్మ
పేజీలు: 44
వెల:50
ప్రతులకు: అన్ని పుస్తక షాపుల్లో



పుస్తకం పేరు: నవభారతం
రచన:తిప్పినేని రామదాసప్ప నాయుడు
పేజీలు:96, **వెల:**100/-
ప్రతులకు:ఎ.పి.హెచ్.బి బిల్డింగ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురు, బర్కత్ పుర, హైదరాబాద్-500027
సెల్: 9989818212

పుస్తకం పేరు: ది ఈ కానామి ఆఫ్ హ్యూమన్ లైఫ్
రచన: నిడమర్తి రామయ్య (తెలుగులో)
పేజీలు:92, **వెల:**125/-
ప్రతులకు: నిడమర్తి రామయ్య, 10/64, ఏలూరురోడ్డు, గుడివాడ-521301.
సెల్: 9441584375



పచ్చి మామిడి షర్బత్



కావాల్సిన పదార్థాలు

పచ్చిమామిడి ముక్కలు-1/2 కప్పు

పుదీనా ఆకులు-10

పంచదార-1టేబుల్ స్పూన్

ఉప్పు-1టేబుల్ స్పూన్

జీలకర్ర/సోంపు పొడి-1టేబుల్ స్పూన్

నీరు-3 కప్పులు

తయారుచేసే విధానం

ముందుగా పచ్చిమామిడి కాయని శుభ్రంగా కడిగి తోలు తీయకుండా చిన్న చిన్న ముక్కల్ని కట్‌చేసుకోవాలి. ఒక మిక్సీ జార్ తీసుకుని అందులో మామిడి ముక్కలు, పంచదార, పుదీనా ఆకులు, ఉప్పు వేసి మెత్తగా బ్లెండ్ చేయాలి. అందులో కాస్త నీరుని చేర్చి మరోసారి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టి ఒక జార్ లోకి తీసుకోవాలి. అందులో మిగిలిన నీరు టేస్ట్‌కి తగ్గట్టుగా కొద్దిగా పంచదార/ ఉప్పుని వేసుకుని మొత్తం మిశ్రమాన్ని బాగా కలపుకోవాలి. ఇప్పుడు కచ్చీ కేరీ షర్బత్‌లో ఐస్‌ముక్కల్ని చేర్చి సర్వింగ్ గ్లాసుల్లో పోసి సర్వ్‌చేయండి.

సబ్జా షర్బత్

కావాల్సిన పదార్థాలు

నిమ్మకాయ -1

పంచదార సిరప్ -2 టేబుల్ స్పూన్లు

ఉప్పు-చిటికెడు

సబ్జా గింజలు-1టేబుల్ స్పూన్

నీరు-2 గ్లాసులు

తయారుచేసే విధానం

ముందుగా ఒక బౌల్‌లో సబ్జా గింజల్ని వేసి నీటితో శుభ్రం చేసుకోవాలి. తర్వాత ఒక పాత్రలో నీరు పోసి అందులో శుభ్రంచేసి పెట్టుకున్న సబ్జా గింజల్ని 20 నిమిషాలపాటు నానబెట్టుకోవాలి. సబ్జా గింజలు నీటి నుంచి పైకి తేలే వరకు వుంచి తర్వాత వాటిలో నిమ్మరసం పంచదార సిరప్, కొద్దిగా ఉప్పు, కొద్దిగా నీరు పోసి బాగా కలుపుకోవాలి. టేస్ట్‌ని బట్టి మరికొంచెం ఉప్పు కలుపుకోవచ్చు. ఇప్పుడు ఈ మిశ్రమంలో ఐస్ క్యూబ్స్ వేసి సర్వింగ్ గ్లాసుల్లో సబ్జా షర్బత్‌ని పోసి అతిథులకందించండి.



నిమ్మకాయ షర్బత్

నిమ్మకాయలు-3

పంచదార -4 టేబుల్ స్పూన్లు

నీరు-4 కప్పులు

ఉప్పు-చిటికెడు

జీలకర పొడి-1 టేబుల్ స్పూన్

పుదీనా ఆకులు-5

ఐస్ ముక్కలు-8

తయారుచేసే విధానం

ఒక బౌల్‌లో కొద్దిగా నీరు, పంచదార వేసి బాగా కలుపుకోవాలి. పంచదార పూర్తిగా కరిగిన తర్వాత ఒక జగ్గులో ఆ నీటిని పోయాలి. అందులో జీలకర్రపొడి, ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట సేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. సర్వ్ చేసే కొద్ది సేపటి ముందుగా ఫ్రిజ్ నుంచి జార్‌ని బైటికి తీసి పక్కన పెట్టుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత సర్వింగ్ గ్లాసుల్లో ఈ షర్బత్‌ని పోసి పుదీనా ఆకులు, నిమ్మ బద్దలతో అలంకరించి సర్వ్ చేయండి.

లిటిల్ స్టార్

హాయ్ ఫ్రెండ్స్ నేనో బాలీవుడ్ స్టార్‌ని! ఇది నా చిన్ననాటి ఫోటో ఇంతకీ నేనెవరో చెప్పండి?

ఆకులతో బొమ్మ



నీడ కనిపెడదాం

పిల్లలూ! ఇక్కడ ఒక చిన్నారి బొమ్మతో పాటు కొన్ని నీడలని ఉంచాం. ఆ నీడల్లో చిన్నారి అసలైన నీడ ఎక్కడుందో గుర్తించండి.



లెక్కించండి

ఇక్కడున్న మూడు బహుభుజిలలో ఒక క్రమాన్ని అనుసరించి కొన్ని అంకెలని ఉంచాం. అయితే వీటిలో ఒక్క అంకె మిస్సయ్యింది. అది ఎంతైవుంటుందో మీరు కనిపెట్టేయండి!



పదాలు పూరించండి

ఇక్కడ మొత్తం ఆరు బొమ్మలు వాటి ఇంగ్లీష్ పేర్లని ఇచ్చాం. బొమ్మల ఆధారంగా కింద ఇచ్చిన పట్టికలో వాటి పేర్లని గుర్తించి వాటి ఎదురుగా వున్న ఖాళీ బాక్సుల్లో రాసేయండే!



leg	hen	bed
pen	net	web

చుక్కలు కలిపేద్దాం



దారికనుక్కుందాం

స్వీటీ వాళ్ల అమ్మమ్మ ఇంటి దగ్గరున్న పూదోటకి వెళ్లి పూలు తీసుకుంది. అయితే తను తిరిగొచ్చే దారిని మరిచిపోయింది. ఆ దారేదో మీరే కనిపెట్టండి.



అతి పిన్న చెస్ చాంపియన్

పిల్లలు వేసవి సెలవులు వచ్చేశాయి. మరి ఇంట్లో రకరకాల ఆటలు ఆడడం మొదలు పెట్టేసే వుంటారు. మీలో చాలామందికి చెస్ అంటే చాలా ఇష్టం కదా! అయితే మీలాగే చెస్ ఆటలో ఆరితేరితూ చాంపియన్‌గా నిలిచింది కమలిని. తన గురించి తెలుసుకోండి!

ఇంతకీ కమలిని ఎవరనేగా మీ సందేహం? పుదుచ్చేరిలోని శ్రీ శంకర విద్యాలయ సెకండరీ స్కూల్లో ఒకటో తరగతి చదువుతోంది ఆరేళ్ల కమలిని హరదాన నింబన్. మూడేళ్ల వయసు నుంచే చెస్‌లో చురుగ్గా పావులు కదిపేసిందట కమలిని. ఆటపై తన ఆసక్తిని గమనించి తల్లి దండ్రులు కమలినికి నాలుగేళ్ల నుంచి చెస్‌లో శిక్షణ ఇప్పించడం మొదలు పెట్టారు. అలా పుదుచ్చేరిలోని బిషప్ అకాడమీ ఆఫ్ చెస్‌లో రోజు విడిచి రోజు శిక్షణ తీసుకునేది కమలిని. రెండేళ్లలోపే చెస్ క్రీడలో ఆరితేరి వివిధ చెస్ పోటీల్లో విజేతగా నిలిచింది. అంతే కాదు... 2015లో జాతీయస్థాయి స్కూల్ చెస్ చాంపియన్‌షిప్‌తో పాటు అదే సంవత్సరం జరిగిన కామన్ వెల్త్ చెస్ పోటీల్లో పాల్గొన్న అతి పిన్న క్రీడాకారిణిగా పేరు దక్కించుకుంది. 2016లో జరిగిన స్కూల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని రజత పతకాన్ని దక్కించుకుంది. కోచ్ సత్యమూర్తి, వినోద్‌కుమార్ శిక్షణలో మరిన్ని మెళకువలని నేర్చుకుంటున్న కమలినికి హంగేరియన్ - అమెరికన్ గ్రాండ్ మాస్టర్ సుసన్ పోల్గర్ రోల్ మోడల్.

అమె రాసిన పుస్తకాలు, వీడియోల ద్వారా క్రీడపై మంచి పట్టు సాధిస్తోందట. జనవరిలో నాగ్‌పూర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో తొమ్మిది రౌండ్‌లలో ఏడింటిని పూర్తిచేసి రజత పతకాన్ని గెలుచుకుంది. ఏడో రౌండ్‌లో సియానాపై విజయం సాధించినా ఎనిమిదో రౌండ్‌లో మాత్రం షియానా గెలుపొంది. బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఏప్రిల్‌లో రొమేనియాలో జరిగిన ప్రపంచ స్కూల్ చెస్ చాంపియన్‌షిప్‌లో ఇద్దరూ పాల్గొన్నారు. జులైలో చైనాలో జరగబోతున్న ఆసియన్ స్కూల్ చెస్ చాంపియన్‌షిప్ అండర్-7 క్యాటగిరిలో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. ప్రతిష్టాత్మక మైన ఈ పోటీల్లో భారత్‌కి చెందిన ఈ చిన్నారులిద్దరూ పతకాలు సాధించాలని కోరుకుందాం!

పదవికాసం - 59

కూర్పు: రావెళ్ల

1	■	2	3	■	4		■	5
6	7	■		■		■	8	
■	9	10		■	11	12		■
13	■		■	14	■		■	15
16		■	17			■	18	
	■	19	■		■	20	■	
■	21		22	■	23		24	■
25		■		■		■	26	27
	■	28		■	29		■	

ఆధారాలు

అడ్డం

2. బాట (2)
4. వాన (2)
6. లక్ష్మి (2)
8. ఒక నక్షత్రం (2)
9. పంకం (3)
11. అనుమానించు (3)
16. గాయం (2)
17. వంచు (3)
18. ఒక వేదం (2)
21. ముచ్చట..ఉత్సవం (3)
23. కష్టదశ (3)
25. భార్య (2)
26. అటు నుంచి ఉపాయం (2)
28. సహాయం (2)
29. పెద్దపట్టణం (2)

నిలువు

1. ధరిత్రి (2)
3. నదులు పొంగితే (3)
4. కోరుకొను (3)
5. విభాగం (2)
7. ఆద్యంతాలు లేని 'అచ్చిబుచ్చి' (2)
8. దోమ (2)
10. ఏనుగు (2)
12. దిగువ (2)
13. అలంకారం (3)
14. గుడి (3)
15. ఉమ్మడి (3)
19. స్మశానం (2)
20. పోటీ (2)
21. వేయికి బహువచనం (2)
22. ఓషధులతో కాచిన నీరు (3)
23. విదిలించు (3)
24. సామర్థ్యం (2)
25. ఆశ్చర్యం (2)
27. పోరు (2)

సుడోకు

3	5	7	9	2				
1		9			4	5	8	
			6					
7		1		4		6		
	2	6		5		3		9
	3			6				7
	1				6			
	4			7	1	9		
9		3	4					

గతవారం జవాబులు

3	1	6	4	2	9	8	5	7
7	2	5	1	3	8	9	6	4
8	4	9	5	7	6	1	2	3
4	7	3	6	9	1	2	8	5
9	5	1	2	8	4	3	7	6
2	6	8	3	5	7	4	1	9
5	8	4	7	1	3	6	9	2
1	3	2	9	6	5	7	4	8
6	9	7	8	4	2	5	3	1

1 ని	రా	2 కా	రం	■	3 ముం	4 దు	మా	5 ట
రు	■	మి	■	6 గో	■	క్కె	■	క్కు
7 పే	చీ	■	8 తొ	ల	9 గు	■	10 త	లా
ద	■	11 క	ట్టి	■	12 డ్డి	13 చె	■	డి
■	14 ప	ర్వా	■	■	■	15 ల	జ్జ	■
16 స	■	17 చా	18 సో	■	19 బా	గు	■	20 పి
21 రి	త్త	■	22 ది	23 వా	ణం	■	24 జా	న
గ	■	25 మా	■	లం	■	26 పొ	■	త
మ	ర	గు	జ్జు	■	28 రం	గ	వ	ల్లి

శ్రమ శిల్పమ్

శ్రమకు శిల్పం కట్టాల్సిందే. మహానుభావుల జీవితాలకు, మనోహర దృశ్యాల్లోను ఆ చెమట చుక్క రాలుతుంది. అందుకే అదీ గడ్డకట్టి నిలువెత్తు విగ్రహంలా గౌరవం పొందాలి. చెన్నై మెరీనా బీచ్‌లోని దేబీ ప్రసాద్ నిలబెట్టిన శ్రమజీవుల కష్టం, అంతర్జాతీయ కార్మిక సంస్థ పరిసరాల్లోని కార్మికుని స్వేదం, ఆఫ్రికాలోని ఓ రిక్షా పుల్లర్, ఈశాన్య దేశంలోని ఓ బొగ్గు గని కార్మికుడు ఇలా వారి శ్రమను కళ్లకు కట్టే ఆ కష్ట జీవి బరువైన నమూనాలు కళ్లెదుట కనిపిస్తుంటూనే కదా శ్రమ విలువ తెలిసేది. శ్రమ శక్తి విరాజిల్లేది.

జైన్

జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్

1-1-782/బి/5, పార్క్ ఎదురుగా, కెనరా బ్యాంక్ దగ్గర, గాంధీనగర్, హైదరాబాద్-080

ఆంధ్ర ఫోన్ నెంబర్లు : 9440797807, 9440797881, 9440797840

తెలంగాణ ఫోన్ నెంబర్లు : 9440797846, 9440797816, 9440797825

టోల్ ఫ్రీ : 18005997899, ఈ మెయిల్ : jainhyderabad@jains.com

సంగీతం రంగులిదే..!

లెడ్ జెప్పెలిన్ - సిన్స్ ఐవ్ బీన్

సోలైవ్ - ఇంటర్ల్యూడ్

రేడియో హెడ్ - లక్కీ

ప్రిన్స్ జోయ్ - ఇన్ రిపిటీషన్

జాన్ లెనన్ - ఇమాజిన్

డేవిడ్ బోయ్- లైఫ్ ఆన్ మార్స్

జిమీ హెండ్రిక్స్ - లిటిల్ వింగ్స్

సంగీతం రంగు నింపితే ఆ జీవితం ఎలా ఉంటుంది? విన్న ప్రతి పాటా ఓ అద్భుతమైన వర్ణచిత్రంలా కాంతులీనితే ఆ దృశ్యం ఎంత అద్భుతంగా ఉంటుంది? దీనికి సమాధానం తెలుసుకోవాలంటే సినస్తేషియా ఉన్నవారిని అడగాలి. కళాకారులైతే వారు చూసిన ఆ సంగీత చిత్తరువు మీకోసం కేన్వాస్ మీద పరుస్తారు. సినస్తేషియా ఉన్నవారికి శబ్దాలు రంగులుగా కనబడతాయి. లేదా రుచిగా అనిపిస్తాయి. భోజనం కమ్మటి సంగీతంలా అనిపిస్తుంది లేదా పంచభక్ష్యచిత్రాన్ని ఊహనిస్తుంది. ఒక ఇంద్రియం మరొక ఇంద్రియ జ్ఞానాన్ని కలిగించే విలక్షణత సినస్తేషియా ఉన్నవారిది. వారిని వెతికే శ్రమా మీకివ్వడం లేదు. మెలిస్సా మెక్‌క్రాకెన్ మీరు అడక్కుండానే మ్యూజిక్ పెయింటింగ్స్ వేసిస్తోంది. తనకలాంటి ప్రత్యేకత ఉన్నదని ఆమెకు హైస్కూల్ రోజుల్లో తెలిసింది. తన నీలి రంగు ఫోన్‌కు నారింజ రంగు రింగ్‌టోన్ పెట్టుకుంటానని అనేసరికి మిత్రుడు తికమకపడ్డాడు. అతడి ఆశ్చర్యమే ఆమె ప్రత్యేక పరిస్థితి తెలిసేలా చేసింది. తనకు సంగీతం ఎందుకంత ఇష్టమో ఫంక్ సంగీతాన్ని వింటే అనేక రంగులున్న అద్భుత చిత్రాలు ఎందుకు కనిపించేవో అర్థమైంది. పియానో శబ్దం మార్బుల్ రంగులో, గిటార్ వాదం బంగారు వెలుగుల్లో వినిపించేది. ఆ ప్రత్యేకతను పదిమందికీ ఇలా పెయింటింగ్స్ వేసి చూపుతోంది. ఇవే ఆ చిత్రాలు.. మీరూ వీటిలో సంగీతాన్ని వినండి!